తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శనివారం 22 ఫిబ్రవరి 2025 | పేజీలు-18

## జిల్లా మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

2



# పన్నెండు నెలలలో ఎంతో అభివృద్ధి



**అధికారంలోకి రాగానే 55 వేల ఉద్యోగాలు ఇచ్చాం**

**ఏడాదికి 5 లక్షల ఇండ్లు ఇస్తున్నాం.**

**రాబోయే రోజుల్లో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతాం.**

**నారాయణపేట ప్రజా పాలన ప్రగతి బాట సభలో సీఎం రేవంత్ రెడ్డి**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి21:**

కేవలం 12 నెలల్లో రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని ఈ విషయంలో ప్రతిపక్షాలతో చర్చకు సిద్ధమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.శుక్రవారం నారాయణ పేట జిల్లా పర్యటన సందర్భంగా దాదాపు 1000 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి అప్పక్ పల్లి లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు.ఆడ బిడ్డలకు ఆలంబన ఇవ్వాలని దేశంలో ఎక్కడ లేని విధంగా నేడు మహిళా సమాఖ్యాల ద్వారా పెట్రోల్ బంక్ నడిపించుకునే విధంగా పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు.ఆనాడు కాంగ్రెస్ హయంలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తే ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం 10 సంవత్సరాలు బడుగు బలహీన వర్గాల ప్రజలను విస్మరించిందని విమర్శించారు. తిరిగి ఇప్పుడు ప్రభుత్వం ఏర్పాటు చేశాక ప్రతి నియోజక వర్గానికి 3500 ఇళ్ల చొప్పున రాష్ట్రంలో 5 లక్షల ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేసుకొని - మిగతా2లో

## కార్పొరేట్ మ్యాన్ ను కాదు.. కామన్ మ్యాన్ ను మార్పు కోసం వస్తున్న ఆశీర్వదించండి




## రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి

రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి 15 శాతం నిధులు కేటాయిం చాలని కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ నిలబెట్టుకొ వాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి



# పన్నెండు నెలలలో ఎంతో అభివృద్ధి చేశాం

-మొదటిపేజీ తరువాయి

ఈరోజు నారాయణపేట నుంచి భూమి పూజ చేసుకోవడం జరిగిందన్నారు. అవసరం అనుకుంటే నియోజకవర్గానికి 5 వేలకు పెంచుతామని పేర్కొన్నారు. హైదారాబాద్ రాష్ట్రానికి పాలమూరు జిల్లావాసి బూర్గుల రామకృష్ణ రావు తొలి ముఖ్యమంత్రి గా పనిచేస్తే దాదాపు 7 దశాబ్దాల తర్వాత తిరిగి పాలమూరు బిడ్డకు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం వచ్చిందన్నారు. ఈ అవవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెనకబడ్డ ఈ పాలమూరు జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటానని హామి ఇచ్చారు.పాలమూరు జిల్లా గుండా సంవత్సరానికి 811 టి.యం.సి ల నీరు పోతుంటే పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేయకుండా జిల్లాను ఎందుకు నిర్లక్ష్యం చేశారని ప్రశ్నించారు. పాలమూరు జిల్లా తెలంగాణ రాష్ట్రంలో లేదా అని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి, భీమా, నెట్టెంపాడు, తుమ్మిళ్ల, ఆర్.డి ఎస్, కల్వకుర్తి, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా 10 ఏళ్లు నిర్లక్ష్యం చేశారని ఎద్దేవా చేశారు. పైగా పోతిరెడ్డి పాడు, ముచ్చుమర్రి ప్రాజెక్టుల ద్వారా రాయలసీమకు నీళ్లు తరలించుకుపోయేందుకు అవకాశం కల్పించారని పరోక్షంగా మాజీ సీఎం కే సి ఆర్ ను ఉద్దేశించి విమర్శించారు.మక్తల్, కొడంగల్, నారాయణపేట ప్రాజెక్టు నిర్మాణానికి 2014లో కోట్లాడి మంజూరు చేయిస్తే తనపైన ఉన్న కోపంతో ప్రాజెక్టు నిర్మాణం చేపట్టకుండా ఆపేశారని అన్నారు. ఇప్పుడు తన హయాంలో ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఉదండాపూర్, పాలమూరు రంగారెడ్డి, ప్రాజెక్టులను పూర్తి చేసి సాగు, తాగునీరు అందిస్తామని హామి ఇచ్చారు. లగ చర్లలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తే అడ్డుకున్నారని, పాలమూరు జిల్లాను అభివృద్ధి చేసుకుంటే ఎందుకు అక్కసు వెళ్లగక్కుతున్నారని ప్రశ్నించారు.ప్రభుత్వం ఏర్పడి కేవలం 12 నెలలు పూర్తి అయ్యిందని, భారాస ప్రభుత్వం చేసిన 10 సంవత్సరాల పాలన, కేంద్రంలో 12 సంవత్సరాల మోడీ ప్రభుత్వం పాలన పై బహిరంగ చర్చకు సిద్ధమని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు.జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని, నన్ను కాపాడుకునే బాధ్యత ప్రజల పై ఉందని అన్నారు.ఈ సభలో పాల్గొన్న



రాష్ట్ర ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ఆగష్టు 1, 2024 న సుప్రీం కోర్టు ఇచ్చిన సూచనల మేరకు 120 రోజుల్లో విజవంతంగా కుల గణన పూర్తి చేయడం జరిగిందని దానితో పాటు వర్గీకరణ పూర్తి చేసి అన్ని విధాలుగా వెనుకబడిన మాదిగ కులానికి 9.7 శాతం రిజర్వేషన్ ఇవ్వబోతున్నట్లు తెలిపారు.రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు మాత్రమే అవుతుందని ఈ 14 నెలల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేశామని తెలిపారు. 10 సంవత్సరాల పరిపాలన చేసిన గత ప్రభుత్వం 8 లక్షల కోట్లు అప్పు చేసి మరో 40 వేల కోట్ల పెండింగ్ బిల్లులు పెట్టీ ఇచ్చిన హామీలు ఏమయ్యిందినని అడుగుతున్నారని అన్నారు.అభివృద్ధి విషయంలో వేదిక ఎక్కడైనా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.అంతకు ముందు నారాయణపేట శాసన సభ్యులు చిట్టెం పర్ణికా రెడ్డి, మంత్రులతో కలిసి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.నారాయణ పేట జిల్లాలో దాదాపు 967 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు.56 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన వైద్య కళాశాల భవనానికి ప్రారంభోత్సవం చేశారు.130 కోట్ల అంచనా వ్యయంతో వైద్య కళాశాల నూతన హాస్టల్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ కు శంఖుస్థాపన చేశారు.26 కోట్లతో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనం, 40 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 100 పడకల యూనిట్ కు శంఖుస్థాపన చేశారు.రూ. 5.58 కోట్ల వ్యయంతో నిర్మించిన ధన్వాడ, నారాయణపేటలో నిర్మించిన రూరల్ పోలీస్ స్టేషన్ భవనాలకు ప్రారంభోత్సవం చేశారు.1.23 కోట్ల వ్యయంతో నిర్మించిన జిల్లా మహిళా సమాఖ్య నిర్వహించే పెట్రోల్ బంక్ ను ప్రారంభోత్సవం చేశారు.295 కోట్ల అంచనా వ్యయంతో తుంకిమెట్ల నారాయణపేట రోడ్, కోటకొండ మద్దూరు రోడ్ అభివృద్ధి పనులు, అప్పక్ పల్లి గుండిమాల్ రోడ్, మద్దూరు లింగాల్ చెడ్ రోడ్ లలో హైలెవల్ బ్రిడ్జీల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.193 కోట్ల నిధులతో గుల్బర్గా కొడంగల్ , రావులపల్లి మద్దూరు, కొస్గి దౌల్తాబాద్ రోడ్డు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు.రూ.12.70 కోట్ల నిధులతో నారాయణపేట నియోజకవర్గ పరిధిలో సి.ఆర్.ఆర్. రోడ్లకు శంఖుస్థాపన చేశారు.7 కోట్లతో మరికల్ లో నిర్మించిన మండ్లపరిషత్ కార్యాలయ భవనానికి ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, పౌర సంబంధాల,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డి.జి.పి జితేందర్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్, జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్,నారాయణపేట శాసన సభ్యులు పర్ణిక రెడ్డి, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి రెడ్డి, మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి21:** మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మొదటిసారిగా మహిళా సంఘాల సభ్యులకు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసి ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. నారాయణపేట జిల్లాలోని సింగారం ఎక్స్ రోడ్డు వద్ద రూ. 1.30 కోట్ల వ్యాయంతో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకులు శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోటి మంది మహిళలను కోటీశ్వరుడు చేయాలనే లక్ష్యంతో పెట్రోల్ బంకును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి జిల్లాకు ఒక పెట్రోలు బంకు ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రభుత్వ స్థలాలను కేటాయిస్తామన్నారు. మహిళలు తమ కాళ్ళపై నిలబడితే వారి కుటుంబంలోని పదిమందికి సహకరించే విధంగా ఉంటారని, వచ్చిన ఆదాయాన్ని దుర్వినియోగం చేయకుండా తమ పిల్లల భవిష్యత్తుకు ఖర్చు చేస్తారని తెలిపారు. మహిళల అభివృద్ధి ద్వారా వారి కుటుంబం గౌరవంగా బతకడానికి ఉపయోగపడుతుందన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలు తేడా లేకుండా తెలంగాణ మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో సహకారము అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీలతో వ్యాపారాలు నిర్వహించుకునేందుకు బ్యాంకు రుణాలను విరివిగా అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 60 లక్షల మంది మహిళలు చేరినారని,రాబోవు రోజులలో కోటి మంది మహిళలను సంఘాలలో చేర్చే విధంగా మహిళా సంఘం అధ్యక్షులు కృషి చేయాలని కోరారు.ఐకెపి ద్వారా మహిళలకు పెట్రోల్ బంకులు, 600 ఆర్టీసీ బస్సుల యజమానులుగా తయారు చేయడం జరిగిందన్నారు. దేశంలో మొదటిసారిగా సోలార్ పార్కుల ద్వారా 1000 మెగావాట్ల విద్యుత్



ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలు వ్యాపారం చేసుకుని అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.మహిళా సంఘాల సభ్యులకు ఒకే డ్రెస్ కోడ్ అమలు చేసే విధంగా వెయ్యి కోట్ల రూపాయలతో నాణ్యమైన రెండు జతల చీరలు అందించనున్నట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు. హైదరాబాదులోని శిల్పారామం లో మహిళా సంఘాల సభ్యులు రూపొందించిన ఉత్పత్తులను కార్పొరేట్ స్థాయిలో మార్కెటింగ్ చేసుకునే విధంగా మూడు ఎకరాల స్థలంలో వెయ్యి కోట్ల రూపాయలతో ఆకర్షణీయమైన మార్కెట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, ఎక్సైజ్ మరియు టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రెవెన్యూ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ,స్థానిక శాసనసభ్యులు పర్ణిక రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు వంశీకృష్ణ,శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, వీర్లపల్లి




శంకర్, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, సర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు. నారాయణ పేట మెడికల్ కాలేజీ లో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మారుమూల ప్రాంతంలో ఒక మెడికల్, పారామెడికల్, నర్సింగ్ కాలేజీ ప్రారంభించుకోవడం సంతోషం గతంలో కేంద్రం తిరస్కరించినా.. మా మంత్రి, అధికారులు తీవ్రంగా ప్రయంత్నించి ఎనిమిది మెడికల్ కాలేజీలకు అనుమతి తీసుకొచ్చారు .మా ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనం,కాలేజీలో పూర్తి స్థాయి మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.వీటిని మీరు సద్వినియోగం చేసుకోవాలి,నిజమైన పేదవాడికి సంక్షేమం చేరినప్పుడే అభివృద్ధి జరిగినట్లు అని బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పారు .మీ అవసరాలపై అవగాహన ఉన్నవారే మీ ఎమ్మెల్యేగా ఉన్నారు.పేదలకు విద్య అందుబాటులోకి తీసుకురావడానికి మా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది.డాక్టర్ వృత్తి ఒక ఉద్యోగం కాదు%ొ% ఒక బాధ్యత,మీరంతా గొప్ప డాక్టర్లుగా రాణిస్తే రాష్ట్రానికి మంచి సేవలు అందించగలరు.యాభై ఏళ్లు ఇక్కడి ప్రజలకు సేవలందించిన చిట్టెం నర్సిరెడ్డి గారి పేరు ఈ కాలేజీకి పెట్టడం సముచితం అని నేను భావిస్తున్న అన్నారు.ఆ దిశగా చర్యలు తీసుకోవాలని మా అధికారులకు సూచిస్తున్నా అన్నారు.

# వైభోవంగా శ్రీ మల్లికార్జున భ్రమరాంబల కళ్యాణోత్సవం





**-ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పలువురు నేతలు**

**-ఎమ్మెల్యే ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు**

తాండూర్ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి:-

వికారాబాద్ జిల్లా తాండూరు మండలం బెల్కటూర్ గ్రామంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవ వేడుకలు వైభోవంగా జరిగాయి. ఇట్టిపూజ కార్యక్రమానికి స్థానిక తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, పలువురు నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధితో పాటు పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని స్థానిక కాంగ్రెస్ నాయకుడు నారాయణరెడ్డి తో పాటు పలువురు నేతలు ఘనంగా సన్మానించారు. శ్రీ మల్లికార్జున స్వామి భ్రమరంబల కళ్యాణోత్సవంలో అలీపూర్ వెంకటేష్, భాగ్య శ్రీ దంపతులు గాళ్ళ సంగప్ప శివలక్ష్మి దంపతులు పట్లోళ్ళ శివశంకర్, అనిత దంపతులు సంతోష్, అన్నపూర్ణ దేవి దంపతులు సుధీర్ స్వామి, సుస్మిత దంపతులు శ్రీ మల్లికార్జున స్వామి భ్రమ రాంబల కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్, స్థానిక నాయకుడు గాళ్ళ సంగప్ప, నిరంజన్ స్వామి, తదితరులు ఉన్నారు.

# యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

**- మానవత్వంతో స్పందించి రక్తదానం చేసినా కథల్లయ్య**

**- రక్తదానం -ప్రాణదానం. హైదరాబాద్ యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు. కుర్మయ్య**

కుల్కచర్ల మండలం ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి



గాంధీ హాస్పటల్ లో అడ్మిట్ అయిన భగవంతుకు సకాలంలో రక్తదానం చేశామని హైదరాబాద్ యువశక్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ కుర్మయ్య తెలిపారు. వివరాల్లోకి వెళ్తే వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలానికి చెందిన భగవంతు హైదరాబాద్ గాంధీ హాస్పటల్ లో అడ్మిట్ అయ్యాడు. రక్త హీనత కారణంగా డాక్టర్స్ వెంటనే అతనికి బి పాజిటివ్ బ్లడ్ ఎక్కించాలి అనడంతో హైదరాబాద్ నగరంలో దొరకకపోవడంతో ఆందోళనలో పడ్డ కుటుంబ హైదరాబాద్ జిల్లా యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కుర్మయ్య కు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి బి పాజిటివ్ రక్త ధాత కథల్లయ్యకు చెప్పడంతో మానవత్వంతో స్పందించిన కథల్లయ్య రక్తదానం చేసి భగవంతు ప్రాణాలకు అండగా నిలబడటం జరిగింది.కొన్ని నిమిషంలోనే బ్లడ్ అరెంజ్ చేయడం. కుటుంబ సభ్యులు కథల్లయ్యకు, కుర్మయ్యకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్మయ్య, కథల్లయ్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి

**- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**

రాయపోల్ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి



రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ నిలబెట్టుకోవాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు అధ్వర్యంలో గజ్వేల్ డిప్యూటీ తహశీల్దార్‌కి వినతిపత్రం ద్వారా ప్రభుత్వానికి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 20 24- 25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో కేవలం 7 శాతం నిధులు మాత్రమే కేటాయించారు. రానున్న 2025-26 బడ్జెట్ లోనైనా ఎన్నికల హామీ ప్రకారం 15 శాతం నిధులు కేటాయించి మాట నిలబెట్టు కోవాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కరువై విద్యార్థులు సమస్యల మధ్య చదువులు సాగిస్తున్నారని అసర్ నివేదిక స్పష్టం చెసిందన్నారు. అసర్ నివేదిక ప్రకారం 5.4 శాతం పాఠశాలలో టాయిలెట్స్ లేవని 19 శాతం బదులు పాడుబడ్డాయని పేర్కొన్నది. పాఠశాల లో 27శాతం బాలికలకు మూత్రశాలల సౌకర్యం లేవని అసర్ నివేదిక తేల్చిందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన 2024 అబ్ స్ట్రాక్ నివేదిక ప్రకారం 11.95 శాతం పిల్లలు డ్రాప్ అవుట్‌గా మారి బడి బయట ఉన్నారని తెలియజేసింద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన అంతర్జాతీయ మోడల్ స్కూల్ ల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేయాలని ,ప్రతి మండల కేంద్రంలో ప్రారంభించాలని విన్నవిస్తున్నామన్నారు. గురుకులాలకు, సంక్షేమ వసతి గృహాలకు పక్కా భవనాలను నిర్మించాలని కోరుతున్నామన్నారు.పాఠశాలలో మధ్యాహ్న భోజనం, గురుకులాలలో ,సంక్షేమ వసతి గృహాలలో పౌష్టికాహారం అందించాలని ,ప్రభుత్వ పర్యవేక్షణ మరింత పకడ్బందీగా చేయాలి. ప్రభుత్వ విద్యాలయంలో నాణ్యమైన, సమాన విద్యను అందించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను పరిరక్షించాలని కోరుతున్నామన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

**- డిసిసి ఉపాధ్యక్షులు బొల్సాని భీమ్ రెడ్డి**



కుల్కచర్ల మండలం ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి

కుల్కచర్ల మండల కేంద్రానికి చెందిన రాజు గౌడ్ గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధ పడుతున్నాడు ఈయనకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 60వేల రూపాయల చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మండల డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య మాజీ ఎంపిటిసి చెలిమిల ఆనందం తమ్మలి రామచంద్రయ్య అంగడి రాజు ఎల్లయ్య రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరు వెంకటేష్ కాకి నరహరి తదితరులు పాల్గొన్నారు

# కోహెడలో డాక్టర్ ప్రసన్న హరికృష్ణ ఎమ్మెల్సీ గెలుపు కోసం భారీ ప్రచారం



కోహెడ, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):

డాక్టర్ ప్రసన్న హరికృష్ణ ఎమ్మెల్సీ గెలుపు కోసం కోహెడ మండల పరిధిలో భారీ స్థాయిలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ టి. జగదీష్, సామాజిక సేవ సీనియర్ నాయకులు కొయ్యాడ కొమురయ్య, హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ తల్లపల్లి వెంకటేష్, పోలు శంకర్, బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రాజు పాల్గొన్నారు.అలాగే, కోహెడ ప్రసన్న హరికృష్ణ టీం ఇంచార్జ్ కాత శ్రీకాంత్, మాటం ప్రదీప్, కోహెడ బీఎస్పీ మండల అధ్యక్షులు వేల్పుల మహేష్, ఉపాధ్యక్షులు చిట్యాల అశోక్, కొంకటి పరశు రాములు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రచారంలో భాగంగా నాయకులు గ్రామస్థులను కలిసి బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ విజయం కోసం మద్దతు కోరారు.ద

# ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

చిన్నకోడూర్, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):



మండల పరిధి విఠలాపూర్ ప్రాథమిక పాఠశాలలో శు క్రవారం విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవం నిర్వ హించారు. ఈ సందర్భ ంగా విద్యార్థులు ఉపాధ్యాయులు గా వివరించి పాఠాలు బోధించారు . డీఈవోగా మర్కంటి శ్రీవర్శిని, ప్రధానోపాధ్యాయులు గా మన్నె తేజశ్రీ, ఉపాధ్యాయులు గా హసిని, నవనీత, నాగవర్ధన్, మైథిలీ, దృషిత, తేజశ్వని, మనస్విత, రాంచరణ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు శశి కుమార్, ఉపాధ్యాయులు ప్రశాంత్, రత్నమాల, రాంమోహన్ పర్యవేక్షించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## ప్రజాజ్యోతి ఎఫెక్ట్ తిగుల్‌లో విధి దీపాలు వేశారు

జగదేవపూర్: ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి)



జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో గత కొన్ని రోజులుగా ఎస్సీ, బీసీ కాలనీలో వీధి దీపాలు లేక అంధకారంగా ఉన్న సమస్య పై శుక్రవారం ప్రజా జ్యోతి దినపత్రికలో తీగుల్‌లో సమస్యల తిష్ట ..అంధకారం కాలనీలు అనే కథనాన్ని ప్రచురించింది. ఈ కథనానికి ఎంపీడీవో యాదగిరి స్పందిస్తూ గ్రామ కార్యదర్శి నరేందర్‌కు ఆదేశించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఆరాదీసి వెంటనే పరిష్కారం చేయాలని గ్రామ కార్యదర్శికి ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం గ్రామంలో ఎస్సీ కాలనీలో గ్రామపంచాయతీ హెల్పర్ సిద్ధారెడ్డి వీధిదీపాలను స్తంభాలకు బిగించారు. అలాగే గ్రామంలో నెలకొన్న సమస్యలను విడుతల వారీగా పరిష్కరిస్తామని గ్రామ కార్యదర్శి నరేందర్ తెలిపారు. ఎస్సీ కాలనీలో విధి ధీపాలు ఏర్పాటు చేయడం వల్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ మాజీ ఉప సర్పంచి



చేర్యాల ప్రజాజ్యోతి :

మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉప సర్పంచి శెట్టే ఓజయ్య తో పాటు బండారి సిద్దయ్య, బండారి మల్లయ్యలు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము రవి,చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి కనకయ్య ఆధ్వర్యంలో జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తక్షణమే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ తో సాధ్యమని, కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని ఓజయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి కనకయ్య మాట్లాడుతూ... అర్హులందరికీ 6 గ్యారంటీలు అమలుపరచేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.విపక్షాలు దిక్కుతోచని స్థితిలో ఉండి విమర్శలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ మాజీ సర్పంచి రంగు శంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రంగు తిరుపతి గౌడ్ తో పాటు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులలు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి

చేర్యాల ప్రజాజ్యోతి :



ముస్త్యాల ఆదర్శ పాఠశాల( కళాశాల)లో శుక్రవారం రోజున పిఎం శ్రీ కార్యక్రమాల్లో భాగంగా 10 వ తరగతి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం విద్యార్థుని విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి ఎలా ప్రిపేర్ కావాలో అలాగే విద్యార్థులు యొక్క మానసిక స్థితిని ఎలా దృఢపరుచుకోవాలో అనే అంశం పైన కాలేజీ వైస్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్ ఉపన్యాసం చేశారు ఈ ఉపన్యాసంలో విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశిస్తూ ఒక పెద్ద లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దానికోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జినుగు బిక్షం ,వైస్ ప్రిన్సిపాల్ నరేందర్ రెడ్డి పాల్గొన్నారు

## కార్పొరేట్ మ్యాన్ ను కాదు.. కామన్ మ్యాన్ ను మార్పు కోసం వస్తున్న ఆశీర్వదించండి

**– ట్రస్మా బలపరిచిన స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**





సిద్దిపేట ప్రజాజ్యోతి :

విద్యను వ్యాపారం చేయలేదని సర్వీస్ చేస్తున్నానని మార్పు కోసం వస్తున్న ఆశీర్వదించండి పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. శుక్రవారం రోజు సిద్దిపేట ప్రెస్ క్లబ్ జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు దేశంలో పలు రాష్ట్రాలకు చెందిన ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్ ప్రతినిధులు తన గెలుపు కోసం వివిధ ప్రాంతాల్లో ప్రచారం చేస్తున్నారని తెలిపారు బిజినెస్ చేసేవారు తన లాభం కోసం చూస్తారు గాని నిస్వార్థంగా సేవ చేయలేరన్నారు పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను కాదని వేలకోట్ల సంపాదించే కార్పొరేట్ వ్యక్తులకు పార్టీ టికెట్లు ఇచ్చి పార్టీలో కార్యకర్తలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు నేడు 40 మంది ఉన్న శాసనమండలిలో ఎలాంటి చర్చ జరుగుతూ లేదన్నారు తనను గెలిపిస్తే 6 సంవత్సరాలలో ప్రతి నెల జీతం ఒక్కొక్క మండలానికి ఇచ్చి రిసోర్స్ సెంటర్లు ఏర్పాటు చేసి ఉచితంగా కోచింగ్ ఇచ్చి పట్టభద్రుల అభివృద్ధికి దోహదపడతానని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థులు వేల కోట్ల రూపాయలతో ఎన్నికలకు వస్తున్నారని పట్టబద్రులు ఆలోచించాలన్నారు పట్టభద్రులను ఓటు అడిగే నైతిక విలువ లేని వారు కూడా ఈరోజు ఓట్లు అంటూ వస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కయని అన్నారు 272 మండలాలు తిరిగిన వ్యక్తి తానని ప్రతి వారి సమస్యను తెలుసుకున్నానని ముఖ్యంగా జూనియర్ లాయర్లకు స్టైఫండ్ ఇచ్చేలా కృషి చేస్తానని ప్రైవేట్ టీచర్లకు ఐదు లక్షల ఆరోగ్య భీమా ఐదు లక్షల ఇన్సూరెన్స్ వచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి రియంబర్స్మెంట్ తీసుకొచ్చి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారని ఇప్పుడు రియంబర్స్మెంట్ రాక చాలామంది విద్యార్థులు చదువును కొనసాగించలేకపోతున్నారని పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లకు సంబంధించిన నిధులు గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నాయని వాటిని కూడా త్వరగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉన్న డబ్బును కాపాడడానికి ఆస్తులు పెంచుకోవడానికి ఎమ్మెల్సీగా పోటీ చేయడం లేదని సేవ చేయడానికే మీ ముందుకు వచ్చానని ఆశీర్వదించండి అని అన్నారు ఈ ఎలక్షన్లు ముఖ్యంగా కామన్ మ్యాన్ కు కార్పొరేట్ మ్యానుకు మధ్య జరుగుతుందని అన్నారు. పార్టీలను చూసి గాని కులాలను చూసి గాని ఓట్లు వేయకండి సేవా గుణం ఉన్న వ్యక్తిని నేనని అన్నారు. కొంతమంది వ్యక్తుల వల్ల రాజకీయాలంటేనే డబ్బు అనే అభిప్రాయం ప్రజల్లో నాటుకుపోయిందని దీన్ని మార్చడానికి తాను ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న అని అన్నారు. రాష్ట్రంలో ఉన్న వందలాది ట్రస్మా సంఘంలోని పాఠశాలలన్నీ తనకు మద్దతు ప్రకటిస్తున్నాయని అన్నారు గత కరోనా సమయంలో ప్రైవేట్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు 25 కిలోల బియ్యం రెండు వేల రూపాయల నగదు ప్రభుత్వం నుండి తాను ఇప్పించిన విషయం ప్రైవేటు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు మరిచిపోలేదని ఎక్కడికి వెళ్లినా తనకు గుర్తు చేస్తున్నారని చేసిన మేలు గుర్తుంచుకుంటామని చెబుతున్నారని అన్నారు. స్వచ్ఛమైన రాజకీయాలకు ఆరోగ్యకరమైన కోటికి చిరునామాగా నేనున్నానని పట్టభద్రుడు నమ్మకంతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ట్రస్మా అధ్యక్షులు నాగిని నరసింహారెడ్డి, ట్రెజరీ శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సుభాష్, శైలేందర్ జిల్లా ఉపాధ్యక్షులు,కే నారాయణరెడ్డి రాష్ట్ర సలహాదారు ట్రస్మా భాద్యులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**– కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మచ్చ శ్రీనివాస్**





సిద్దిపేట ప్రజాజ్యోతి :

ప్రస్తుతం డబ్బు పలుకుబడి కుటుంబ నేపథ్యం ఉంటేనే రాజకీయాలు చేయాలనే ట్రెండు నడుస్తుందని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మచ్చ శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పట్ల, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల పట్ల తనకు ఉన్న అవగాహనతో కరీంనగర్ పట్టబద్రుల ఎమ్మెల్సీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తెలిపారు. నేటి పరిస్థితుల్లో రాజకీయాలను డబ్బు పూర్తిగా శాసిస్తుందని ఎలాంటి ఆర్థిక వనరులు, పలుకుబడి లేకున్నా ప్రజాస్వామ్యం మీద నమ్మకంతో పోటీ చేస్తున్నాను అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తమ వంతు పాత్ర పోషించిన దుబ్బాక గడ్డ నుండి పోటీ చేస్తున్నానని.తనపై నమ్మకం ఉంచి తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఉద్యోగులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా కృషి చేస్తానని, పట్టభద్రులు అందరూ తనను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సురేష్, గోపి, రంజాన్ నాయక్, బ్రహ్మ స్వామి పలువురు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వాహనదారులకు కౌన్సెలింగ్

చేర్యాల ప్రజాజ్యోతి :



మద్యం సేవించి వాహనం నడిపిన వాహనదారులకు శుక్రవారం చేర్యాల సర్కిల్ కార్యాలయంలో చేర్యాల సిఐ శ్రీను కౌన్సెలింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా సీఐ శ్రీను, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వద్దనే ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని మీరు మీ కుటుంబ సభ్యులను భార్య పిల్లలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని సూచించారు. మరియు ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం రోడ్డు పైకి వస్తుందని, యజమాని లేని కుటుంబం చిన్నాభిన్నం అయిపోతుందని, మరియు ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పక ధరించాలని సూచించారు. రాంగ్ రూట్లో ప్రయాణించవద్దని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే వారికి కూడా ఇన్సూరెన్స్ వర్తించదని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి వాహనాలు నడపాలని, తెలిపారు.వాహనం నడిపేటప్పుడు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే వాహనాలు నడపాలని, నడిపే వాహనానికి ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్, సర్టిఫికెట్ తప్పకుండా ఉండాలని సూచించారు.

# గజ్వేల్ కు చేరుకున్న భద్రాచల గోటి తలంబ్రాలు (వడ్లు)

- రామకోటి రామరాజు కృషి, పట్టుదల అభినందనీయం
- మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి
- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి తలంబ్రాల దీక్షకు స్వీకారం

రాయపోల్ ఫిబ్రవరి 21 ప్రజాజ్యోతి



భద్రాచల సీతారాముల వారి కళ్యానానికి గోటితో ఒలిచిన తలంబ్రాలు వాడుతారు. వీటికి సంబందించిన వడ్లు శుక్రవారం నాడు భద్రాచలం నుండి 250కిలోల వడ్లు గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థకు అందాయి. రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి గారు. అనంతరం మాట్లాడుతూ మన గజ్వేల్ ప్రాంతానికి ముచ్చటగా మూడోసారి గోటి తలంబ్రాలు (వడ్లు) తీసుకురావడం తెలంగాణ ప్రాంతం నుండి రామకోటి సంస్థకు అవకాశం ఇవ్వడం రామకోటి రామరాజు భక్తికి నిదర్శనం అన్నారు. గత 26 సంవత్సరాల కృషిని భద్రాచల దేవస్థానం గుర్తించడం రామకోటి రామరాజును పలు మార్లు సన్మానించడం గర్వించదగ్గ విషయం అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ రామకోటి సేవలు అభినందనీయం అని ప్రజలను భక్తిమార్గం వైపు వెళ్లే విధంగా కృషి చేస్తూ, రామకోటి లిఖింపజేస్తూ, భద్రాచలంలో శ్రీరామనవమి రోజున శ్రీ సీతారామ కళ్యాణంలో ఉపయోగించే గోటి తలంబ్రాలు ఇక్కడి నుంచి పంపే విధంగా కృషి చేస్తున్న రామకోటి రామరాజు అభిందనీయుడు అని అన్నారు, అలాగే రామకోటి స్వప్నం రామకోటి స్థూపం కోసం స్థలం ఇచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కృష్ణాలయం ప్రతినిధులు యెలగందుల రాంచంద్రం, ఉప్పల వెంకటేశం, దూబకుంట మెట్రామలు, అత్తెలి లక్ష్మయ్య, మరియు గుంటుకు శ్రీను, సమీర్, నక్క రాములు గౌడ్, యాదగిరిగ పాల్గొన్నారు.

# మాత, శిశువు సంరక్షణ వైద్య ఆరోగ్య ఆసుపత్రికి 40 పడకల

- సిజేరియన్ పోస్ట్ సర్జికల్ వార్డు మంజూరు
- తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా.సిద్దం.ఉజ్వల్ రెడ్డి

జహీరాబాద్,ఫిబ్రవరి 21( ప్రజా జ్యోతి న్యూస్ )



పట్టణములో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మాత, శిశువు సంరక్షణ వైద్య ఆరోగ్య ఆసుపత్రి నిర్మాణ పనులను తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా.సిద్దం.ఉజ్వల్ రెడ్డి పరిశీలించారు. ఇదిలా ఉండగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు శ్రీధర్, కిరణ్మాయి వారిని మాత, శిశువు సంరక్షణ వైద్య ఆరోగ్య ఆసుపత్రికి 40 పడకల సిజేరియన్ పోస్ట్ సర్జికల్ వార్డు మంజూ రుకు కృషి చెయ్యాలని కోరగా వారు స్పందించి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లడంతో మంత్రి వర్యులు 40 పడకల సిజేరియన్ పోస్ట్ సర్జికల్ వార్డు మంజూరు చేశారు. దీంతో స్థానిక వైద్యులు హర్షవ్యక్తం చేస్తూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ, తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా ఉజ్వల్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రాణాలైనా ఇస్తాం.. సెల్ టవర్ వేయనివ్వం

- నర్స్ ఖేడ్ వద్ద స్థానికుల ఆందోళన
- ఎంపీ రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్లిన స్థానికులు
- ప్రజామోదానికి వ్యతిరేకంగా పనిచేయొద్దంటూ అధికారులకు వార్నింగ్
- పనులు నిలిపివేయాలని ఆదేశించిన ఎంపీ

మెదక్ (ప్రజాజ్యోతి)



ప్రాణాలైనా ఇస్తాం..సెల్ టవర్ వేయనివ్వమని స్థానికులు తేల్చిచెప్పారు. ఏయిర్ టెల్ సంస్థ నిర్వాహకులు మెదక్ పట్టణంలోని నర్స్ ఖేడ్ కాలనీ లో ఇళ్లమధ్య ఏర్పాటుచేస్తున్న సెల్ టవర్ నిర్మాణాన్ని స్థానికులు అడ్డుకున్నారు.అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బిష్మించు కూర్చున్నారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందేల నర్సింలు మాట్లాడుతూ సెల్ టవర్ విషయమై గత కొంత కాలంగా ఆందోళన చేస్తున్నామన్నారు. అధికారులను కలిసి మా కాలనిలో సెల్ టవర్ నిర్మాణం చేయొద్దంటూ పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేశామన్నారు. టవర్ వేస్తె దాని ద్వారా వచ్చే రెడీయేషన్ తో కాలనీ ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలున్నాయన్నారు.కంపెనీ నిర్వాహకులు పోలీసులను పెట్టి మరీ సెల్ టవర్ ఏర్పాటు చేయించడం తగదన్నారు. టవర్ ఏర్పాటు విషయమై స్థానికంగా ఉన్న ఎంపీ రఘునందన్ రావు దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన ఎంపీ ప్రజామోదానికి వ్యతిరేకంగా పనిచేయొద్దంటూ అధికారులకు వార్నింగ్ ఇచ్చారు.సెల్ టవర్ పనులు వెంటనే నిలిపివేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు చింతల రమేష్, వనం యేసయ్య, కండేలా రాములు, గంగాధర్, గోపయ్య, పాపయ్య, పోచయ్య, నాగరాజు, నవీన్, దాసు, సూరి, యేసు లతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా మాతృభాషా దినోత్సవం



రాయపోల్ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి:

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించు కొని రాయపోల్ మండలం పరిధిలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల లో మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు మాట్లాడు తూ అమ్మ పాల నుండి సంక్రమించిన భాష మాతృ భాష అని అలాంటి మాతృభాషను ఎవరు కూడా విస్మరించవద్దని, మాతృభాష తల్లిపాల వంటిదైతే పరభాష దాది పాల వంటిదని అన్నారు. ఎన్ని భాషలు నేర్చుకున్నా మాతృభాష పట్ల అభిమానం కలిగి మాతృ భాషలోనే మాట్లాడాలని అన్నారు. ఒక భాష కనుమరుగైతే దానితో పాటు ఆ భాష మాట్లాడే జాతి కూడా కనుమరుగవుతుంది. కాబట్టి మన మాతృభాషను మరవకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వంశీకృష్ణ, మల్లికార్జున్, రమేష్, మంజుల, శృతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన వాసర యాదమల్లు

నంగునూరు ప్రజాజ్యోతి :



భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం రాష్ట్ర కమిటీ వివిధ జిల్లాల అధ్యక్షులు గా ఎన్నిక చేశారు అందులో భాగంగా సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా బైరి శంకర్ ముది రాజును ఎన్నిక చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది వారి ఆధ్వర్యంలో పార్టీ మరింత బల పడుతుందని రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం పేదల కోసం అందజేస్తున్న సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందజేసే విధంగా ప్రతి కార్యకర్త కష్టపడాలని జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ సూచించారు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న ప్రతి కార్యకర్తను అధిష్టానం వారికి తగిన గుర్తింపు అందజేస్తుందని తెలిపారు అధిష్టానం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నటువంటి బైరీ శంకర్కు అధ్యక్ష పదవి ఇచ్చినందున అధిష్టానానికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపిన వాసర యాదమల్లు జిల్లా అధ్యక్షులు శంకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యక్రమాలు మరియు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పేదలకు అందేలా కృషి చేస్తామని తెలిపారు.

# బియ్యం అందజేత

నంగునూర్ ప్రజాజ్యోతి :



శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయా విగ్రహ ప్రతిష్ట మహొత్సవ నికి శివ ప్రసాద్ గౌడ్ 100కేజీల బియ్యం అందజేశారు ఈ సందర్భంగా నంగునూర్ మాల సంఘం వారి అధ్యర్యంలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహొత్సవనికి నంగునూర్ మండల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివప్రసాద్ గౌడ్ పత్రిక అందజేశారు. ఈకార్యక్రమంలో కు దాసరి కిషన్ బోజు తిరుపతి దాసరి రమేష్ బోజు నాగరాజు దాసరి మల్లేష్ బిక్షపతి. పాల్గొన్నారు

## సమస్యలపై పోరాడేది బిజెపి పార్టీ మాత్రమే

**- ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి**

**- రాయపోల్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మంకిడి స్వామి**



రాయపోల్ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి

ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ మెదక్ నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమలై అంజిరెడ్డికి మద్దతుగా బిజెపి పార్టీ రాయపోల్ మండల అధ్యక్షులు మంకిడి స్వామి ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఆరేపల్లి ఎస్ జె లింగారెడ్డి పల్లి గ్రామాలలో ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై పోరాడేది బిజెపి పార్టీ మాత్రమే అని రాయపోల్ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మంకిడి స్వామి అన్నారు గ్రాడ్యుయేట్ అభ్యర్థులను కలిసి బిజెపి అభ్యర్థి అయిన అంజి రెడ్డి కి మద్దతుగా సీరియల్ నెంబర్ 1 పై మొదటి ప్రాధాన్యంత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆరెపల్లి లింగారెడ్డిపల్లి బూతు అధ్యక్షులు సీనియర్ నాయకులు కృష్ణ వీరేశం స్వామి లింగ రావు పాల్గొన్నారు.

## కేతకి సంగమేశ్వర స్వామి జాతరకు ఏర్పాట్లు చేయాలి

**- కలెక్టర్ వల్లూరు క్రాంతి**

జహీరాబాద్, ఫిబ్రవరి 21( ప్రజా జ్యోతి న్యూస్ )



ఈ నెల 23 నుంచి జరిగే ఝరసంగం కేతకి సంగమేశ్వర స్వామి జాతర కు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. సంగారెడ్డి లోని కలెక్టర్ ఛాంబర్ లో జాతర ఏర్పాట్లపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జాతరలో త్రాగునీరు, మరుగుదొడ్లు కనీస వసతులు కల్పించాలని సూచించారు. దేవాలయం వద్ద క్యూలైన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ జాతరలో ఇతర రాష్ట్ర కర్ణాటక మహారాష్ట్ర నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి జాతరలో పాల్గొంటారని అన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి



పెద్ద శంకరంపేట్ మండల పరిధిలోని మల్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి లే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యాబోధనా చేశారు. కార్య క్రమంలో డీఈఓగా ఆంజనేయులు. ఎంఈఓగా శివకుమార్. ప్రధానోపాధ్యా యులుగా నరసింహ గౌడ్. ఉపాధ్యాయులుగా సుస్మిత వైష్ణవి. తుకారం పరశురాం. చిరంజీవి. మురళీకృష్ణ .రాజు లోకేష్. వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుష్మ. ఉపాధ్యాయులు ఆనంద్. ప్రవంతి. సచిన్ కుమార్ పర్య వేక్షించారు.

# శివనామ స్మరణతో మానసిక ప్రశాంతత

**- శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి....**

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి

శివనామ స్మరణతో మానసిక ప్రశాంతత లభిస్తుందని రంగంపేట పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి అన్నారు.. పెద్ద శంకరపేట మండల పరిధిలోని గొట్టిముక్కుల గ్రామంలో ఆత్మలింగ శివాలయ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరై వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య గోపూజ గణపతి పూజ స్వస్తి వాచనం ద్వారక పూజ అఖండ దీపారాధన మాతృక వాస్తు క్షేత్రపాలక నవగ్రహ సర్వతోభద్ర మండప పూజ అగ్ని ప్రతిష్టాపన ఆవాహిత స్థాపిత దేవత హవనం లాంటి కార్యక్రమాలు వేదమంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ 23వ తేదీ నాడు ఉదయం మూల నక్షత్ర యుక్త మేష లగ్న పుష్కరాంశమున ఆత్మ లింగ శివాలయంలో లింగ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరుగునని తెలిపారు.. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో సర్వేశ్వర అంబికా శివయోగి స్వామీజీ సోమయ్య అప్ప మహారాజ్.. గిరి మహారాజ్.. కిని మహారాజ్.. సంగ్రామ్ మహారాజ్.. పాల్గొనున్నట్టు ఆలయ కమిటీ తెలిపింది.. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాద స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా భక్తులకు ఆలయ కమిటీ పిలుపునిచ్చారు.







## బిజెపి తోనే సుస్థిర పాలన అభివృద్ధి బిజెపి ఎమ్మెల్సీలు గెలుపుతో సమస్యల పరిష్కారం.

**- సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పత్రి రామకృష్ణ**

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి

భారతీయ జనతా పార్టీతోనే సుస్థిర పాలన అభివృద్ధి సాధ్యమవుతుందని సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పత్రి రామకృష్ణ.. పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు. శుక్రవారం పెద్ద శంకరంపేట లో పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్యలను గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టభద్రుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం బిజెపి ఎమ్మెల్సీల అభ్యర్థుల కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పేర్కొన్నారు.. ఉపాధ్యాయ తరపున.. పట్టభద్రుల తరపున ప్రశ్నించే గొంతుకలైన బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తూ వివరించారు.. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజా గౌడ్ జ్ఞానేశ్వర్. మండల బిజెపి ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్. బీజేవైఎం అధ్యక్షుడు బొగుడాల కృష్ణ. తదితరులు పాల్గొన్నారు.



# పోలేపల్లి రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ముఖ్యమంత్రి



కొడంగల్ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి న్యూస్ :

కొడంగల్ నియోజకవర్గం దుద్యాల్ మండలం పోలేపల్లి గ్రామానికి రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి చేరుకోగా దేవాదాయ కమీషనర్ శ్రీధర్ పుష్ప గుచ్చం అందజేశారు, అనంతరం వేదం పండితులచే పూర్ణ కుంభంతో స్వాగతం పలుకగా రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వ చనం అందుకున్నారు. ముఖ్య మంత్రి గారి తో పాటు రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి. శాసనసభ్యులు మనోహర్ రెడ్డి, రామ్ మోహన్ రెడ్డి, కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి, దేవాలయ చైర్మన్ జయరామ్, ఇ ఓ రాజేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు..





# కుర్చీలో మార్పు తప్ప పాలనలో మార్పు లేదు





**- ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను మేధావులు గెలిపించి సత్తా చాటాలి**
**- కెసిఆర్ పాలనలో అప్పులు అవినీతి అక్రమాలు తప్ప అభివృద్ధి శూన్యం**
**- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి**

మెదక్ ప్రతినిధి ( ప్రజాజ్యోతి )

తెలంగాణ రాష్ట్రం లో సీఎంలు మారారే గానీ తెలంగాణ పాలనలో ఎలాంటి మార్పు లేదని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి ,తెలంగాణ బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని మాయ గార్డెన్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ అభ్యర్థులు కొమురయ్య, అంజి రెడ్డి కి మద్దతుగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి ,తెలంగాణ బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి ,మెదక్ ఎంపీ రఘునందన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే శాసనమండలి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను మేధావులు గెలిపించి సత్తా చాటాలన్నారు. ఎన్నికల తరువాత ప్రజా సమస్యలపై ఉద్యమ బాటలోపయని స్తామన్నారు. అనేక రాష్ట్రాల్లో మోదీ నేతృత్వంలోని డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఏ విధంగా అభివృద్ధిలో దూసుకు పోతుందో చూస్తున్నారని చెప్పారు. కర్ణాటక, హిమాచల్, తెలంగాణలో అవినీతి, అక్రమ ప్రభుత్వాల చేతకాని విధానాల వల్ల కనీసం జీతాలివ్వలేని స్థితిలో కొట్టు మిట్టాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన గ్యారెంటీలు, సబ్ గ్యారెంటీల మాట దేవుడెరుగు, కనీస హామీలను కూడా అమలు చేయలేని పరిస్థితుల్లో 14 నెలలుగా తెలంగాణలో కాంగ్రెస్ పాలన కొనసాగుతుందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు తెలంగాణను అప్పుల కుప్పగా మార్చాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండి పడ్డారు.నిరుద్యోగ భృతి రూ. 4 వేలు, మహిళలకు రూ. 2వేల 5 వందలు, ప్రతీ దళిత కుటుంబానికి రూ. 12 లక్షలు, రైతులు, రైతు కూలీలకు ఆదుకుంటామన్న హామీలన్నీ నీటిమూటలుగానే మిగిలాయన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ హామీలిచ్చి ఇప్పుడు వారిని కనీసం కలవడం కూడా లేదని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చినవి, చేసినవన్నీ మోసపూరిత హామీలేనని, ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఇంకేం లేవన్నది తేలిపోయిందని విమర్శించారు. ఇప్పటికే దివాళా తీసిన ఆర్థిక పరిస్థితి తో తెలంగాణలో ఆర్థిక పరిస్థితి పూర్తిగా దివాళా తీసిందని, ఉద్యోగులకు జీతాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఐదు డీఏలపై మాట్లాడే పరిస్థితి లేదన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ అప్పుల కుప్పగా మార్చిందని అదే దిశలో మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పాలన కొనసాగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.మోసపూరిత హామీలు, అహంకారపూరిత చర్యలు, తప్ప ఏమి లేదని మార్పు వచ్చిందంటే కేవలం కేసీఆర్, రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ కుటుంబాల్లోనే అని అన్నారు. ప్రజాతీర్పు బీజేపీ వైపే ఉందని ఈ శాసనమండలి ఎన్నికల్లో ప్రజల తీర్పు కాంగ్రెస్ వైఫల్యానికి వ్యతిరేకంగా రానుందని బీజేపీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని ఈ మార్పులో విద్యావంతులు, ఉపాధ్యాయులు, మేధావులు కీలక పాత్ర పోషించి మోదీ ప్రభుత్వాన్ని అక్కున చేర్చుకోవాలని భారీ మెజార్టీతోగెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టీచర్స్ ఎంఎల్సీ అభ్యర్థి కొమరయ్య ,బిజెపి తెలంగాణ ఉపాధ్యక్షులు ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ , మెదక్ బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ,మెదక్ జిల్లా ఇంచార్జ్ మురళి గౌడ్ , సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి , బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ , జిల్లా నాయకులు, మోర్చా నాయకులు, మండల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలుతదితరులు ఉన్నారు.

---

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా అభ్యర్థుల గెలుపే లక్ష్యం మండల అధ్యక్షులు హరీష్

**- మెదక్ కు తరలి వెళ్లిన భాజపా సేనా**

కొల్చారం (ప్రజాజ్యోతి)



ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలమంతా కృషి చేస్తున్నామని మండల అధ్యక్షులు పంతులు హరీష్ స్పష్టం చేశారు.భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన టీచర్ మరియు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సమావేశానికి కొల్చారం మండలం నుంచి భారీ ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పంతులు హరీష్ మాట్లాడుతూ రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులు పెద్ద ఎత్తున విజయం సాధిస్తారని దిమా వ్యక్తం చేశారు. పట్టభద్రులు మరియు టీచర్లు ప్రచారానికి వెళ్ళినప్పుడు మద్దతు తెలుపుతున్నారని వారి సమస్యలకు ఇదివరకే పెద్ద ఎత్తున బండి సంజయ్ పోరాటం చేసి జైలుకు వెళ్లడం జరిగిందన్నారు.అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లోని టీచర్లు బిజెపి అయితేనే పోరాడుతుందనే విశ్వాసంతో ఉన్నారని కనుక ఈ విజయంతో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ ఎత్తున ఎంపిటిసిలు సర్పంచులు జడ్పిటిసిలు గెలుచుకుంటుందని హరీష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గయ్య, జిల్లా ఓబీసీ యాదగిరి, మండల ప్రధాన దుర్యదర్శి రాజేందర్ గౌడ్, నాని కిసాన్ మోర్చా అధ్యక్షుడు పల్లె రవికాంత్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు పూల్ సింగ్, మండల సీనియర్ నాయకులు బాబా గౌడ్ , రవి గౌడ్ , అరుణ్ గౌడ్ , గిరీ మరియు బూత్ అధ్యక్షులు అంజి మహేష్, శివ , లింగం , ఆంజనేయులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# శ్రీరామ్ భీమా కుటుంబానికి ధీమా



కల్హేర్ మండలం కిష్టాపూర్

కల్హేర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన సాయిలు గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు చనిపోయారు. మృతునికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఆయన అంతకుముందే శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో సంవత్సరానికి 30000/-రూపాయల ప్రీమియంతో ఇన్సూరెన్స్ పాలసీని తీసుకున్నాడు. ఈ క్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు మృతుని కుటుంబానికి 6,30,000/- ఇన్సూరెన్స్ చెక్కు నీ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంగారెడ్డి ఆర్ ఎం విజయ్ కుమార్ మృతునికి ఇద్దరు పిల్లలు, భార్య కాటిపాపుల రాణి కి అందజేశారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సిబ్బంది క్లైమ్ సెటిల్మెంట్ విషయంలో పూర్తి బాధ్యత తమదిగా భావించి పూర్తిస్థాయిలో తమకు ఇన్సూరెన్స్ డబ్బులను అందించి నందుకు ఈ సందర్భంగా మృతుని కుటుంబీకులు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ బాచుపల్లి శ్రీనివాస్, యూనిట్ మేనేజర్ పూర్ణచందర్, బిడిఇలు బైండ్ల అశోక్, మల్లేశం, ఆపరేటర్ రోషన్, డివో ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన కలెక్టర్ మరియు ఉన్నతాధికారులు



కొడంగల్ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి న్యూస్:

రేణుక ఎల్లమ్మ జాతర పురస్కరించుకొని శుక్రవారం రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం దుద్యాల్ మండలం, పోలేపల్లి సమీపంలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ కు మధ్యాహ్నం ఒంటిగంటకు చేరుకున్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, ఇన్స్ పెక్టర్ ఆఫ్ జనరల్ సత్యనారాయణ, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రాష్ట్ర ముఖ్యమంత్రి కి పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. హెలిప్యాడ్ నుండి రేణుక ఎల్లమ్మ దేవాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి తో పాటు మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణా రావు, శాసన సభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య, రామ్మోహన్ రెడ్డిలు పాల్గొన్నారు. హెలిప్యాడ్ సమీపంలో ముఖ్య మంత్రి సెక్యూరిటీ అడిషనల్ ఎస్పీ వాసు దేవరెడ్డి ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో పాటు దౌల్తాబాద్, దుద్యాల్ తాసిల్దార్లు గాయత్రి, కిషన్ లు ఉన్నారు.

## తడి చెత్త పొడి చెత్త పై అవగాహన సదస్సు



కొడంగల్ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి న్యూస్

శుక్రవారం కోడంగల్ పురపాలిక కార్యాలయంలో ప్రజలతో మరియు వ్యాపారస్తులతో కమిషనర్ బలరాం నాయక్ తమ సిబ్బందితో కలిసి తడి, పొడి చెత్తను వేర్వేరు చెత్త బుట్టల్లో వేసి కంపోస్ట్ తయారు చేయడం ట్రేడ్ లైసెన్సుల పై మరియు పరిసరాలు, వ్యక్తిగత శుభ్రత పాటించక పోతే ప్రబలే వ్యాధుల పై వ్యాపారస్తుల కు ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమం లో మేనేజర్, సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, వ్యాపారస్తులు మరియు ప్రజలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ద

## ప్రయాణాలలో వామిటింగ్ బ్యాగ్ వాడండి

- మల్కాజిగిరి పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ డి. కళ్యాణచక్రవర్తి



మల్లంపేట్, ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి):

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి లోగల మల్లంపేట్ లో ఉన్న సహజ హాస్పిటల్ మరియు జనతా మల్టిపుల్ సర్వీసెస్ డాక్టర్. జి.శ్రీనివాస్ గౌడ్ యం.డి (ఆయుష్) శుక్రవారం రోజు మల్కాజిగిరి పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ డి. కళ్యాణ చక్రవర్తి నీ కలిసి వామిటింగ్ యూరిన్ బ్యాగ్ మీరు వాడుతున్నారు సార్ దీని పై మీ అభిప్రాయం చెప్పండి అని అడగ్గా కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ.. డాక్టర్.శ్రీనివాస్ గౌడ్ గారి ప్రొడక్ట్ ఇది మంచి ప్రొడక్ట్ మేము వాడుతున్నాం. మాకు హాస్పిటాలిటీ బిజినెస్ మరియు ట్రాన్స్పోర్ట్ బిజినెస్ ఉంది. మనం స్పెషల్లీ ట్రావెలింగ్ చేస్తున్నప్పుడు గాని, లాంగ్ డిస్టెన్స్ వెళుతున్నప్పుడు గాని, ఈ వామిటింగ్ బ్యాగ్ మన దగ్గర ఉంచుకున్నట్లు అయితే ఎమర్జెన్సీ టైం లో యూజ్ చేసుకోవచ్చు.ఇంకో విషయం ఏమిటంటే ఎప్పుడైనా ఓల, ఊబర్ లను రెగ్యులర్ గా యూజ్ చేసినప్పుడు ఇది కంపల్సరీ గా ఉంచుకోండి అని అన్నారు. ఎప్పుడైనా వామిటింగ్ అయితే వాళ్లు ఒక వెయ్యి రూపాయలు వరకు ఛార్జి వేస్తారు. అంతే కాకుండా ఇంకో ఐదు వందలు ఎక్స్ట్రా ఛార్జి వేస్తారు. స్పెషల్లీ ఎప్పుడైనా ఇంట్లో వాళ్ళు బయటకి వెళ్ళినప్పుడు అనగా ప్రయాణం లో గాని,రోడ్డు జామ్ అయినప్పుడు గాని, విమాన ప్రయాణం లో గాని, దేవస్థానాలు దర్శనం చేసేటప్పుడు గాని వామిటింగ్ వచ్చినప్పుడు ఈ బ్యాగ్ లో వామిటింగ్ చేస్తే చాలు అది 30 సెకండ్లలో స్పాంజి లా మారి ఎలాంటి వాసన రాకుండా ఇబ్బంది లేకుండా ఉంటుంది.వృద్ధులు ఈ బ్యాగ్ లో యూరిన్ పోసినా స్పాంజి లా మారిపోతుంది. చాలా బాగుంటుంది అందరికీ అవసరమే ఒకసారి ట్రై చెయ్యండి. కావాలంటే డాక్టర్. జి.శ్రీనివాస్ గౌడ్ 9010410725 ఫోన్ నంబర్ ను సంప్రదించండి అని అన్నారు.

## ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తాము -ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి





- మొదటి ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ

పరిగి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):

వికారాబాద్ జిల్లా దోమ మండలం శివారెడ్డి పల్లి గ్రామంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి మొదటి ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాళ్లకు ఇల్లు కట్టియాలనే ప్రధాన లక్ష్యంతో 5 లక్షల రూపాయలతో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతగా ప్రతి మండలంలో ఒక గ్రామానికి పూర్తిస్థాయి లబ్ధిదారులకు ఇల్లు కట్టిస్తున్నామని ఈ సందర్భంగా నేడు శివారెడ్డి పల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి ఇల్లు కట్టడానికి భూమి పూజ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించడానికి ప్రభుత్వం ఉచిత ఇసుకను ఇసుకతో పాటు సీకు సిమెంటు లాంటి వాటిని కూడా తక్కువ ధరకు ఇచ్చేటట్టు మాట్లాడుతామని తెలిపారు. ప్రతి సంవత్సరం 3500 ఇండ్లు కట్టేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నామని ఐదేళ్లలో సుమారు 20 వేల ఇండ్లు కట్టిస్తామని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కటంటే ఒక ఇల్లు కూడా ఈ పరిగి నియోజకవర్గంలో కట్టియలేదని ఈ సందర్భంగా అన్నారు. రాబోయే నాలుగేళ్లలో ప్రతి పేదవాడికి ఇల్లు అందియడమే లక్ష్యంగా పని చేస్తామని, ఇదే కాకుండా రైతు భరోసా ద్వారా ఎకరాకు 12 వేల రూపాయలను ఇస్తున్నామని ఉచిత కరెంటు 500 కి సిలిండర్ లాంటి పథకాలతో పేదవారికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని ఉందని తెలిపారు. నారాయణపేట బహిరంగ సభలో ముఖ్యమంత్రి స్పష్టంగా నిరుపేదలకు ఇల్లు కట్టిస్తామని తెలిపారని ఇచ్చిన మాట ప్రకారం చేసి చూపిస్తారన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, పిఏసిఎస్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్, సంబంధిత అధికారులు హౌసింగ్ అధికారులు రెవెన్యూ అధికారులు ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## పటాల ఆధారంగా రైతులకు వ్యవసాయం పై అవగాహన.

- తాండూర్ ఏరువాక కేంద్రం సమన్వయకర్త కోఆర్డినేటర్ శాస్త్రవేత్త డా.లక్ష్మణ్,డా యమున రెడ్డి.



ధారూర్ ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని కేరెల్లి గ్రామం లో తాండూర్ ఏరువాక కేంద్రం సమన్వయకర్త కోఆర్డినేటర్ శాస్త్రవేత్త డా.లక్ష్మణ్,డా యమున రెడ్డి ఆధ్వర్యంలో గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఎడబ్ల్యుఈపి విద్యార్థులు కేరెల్లి గ్రామం లో ఉన్న ప్రస్తుత పరిస్థితులు సమస్యలు పటాల ఆధారంగా రైతులకు అవగాహన కల్పించి వ్యవసాయ రంగంలో భాగంగా కెరెల్లి గ్రామంలో ఏ పంట ఎంత విస్తీర్ణంలో విత్తడం జరిగింది అని అలాగే రైతులకు ఉన్న వనరుల గురించి క్లుప్తంగా తెలిపారు.కార్యక్రమంలో డిఏటిటి సి తాండూర్ కోఆర్డినేటర్ శాస్త్రవేత్త లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం వల్ల గ్రామంలో ఉన్న ఆర్థిక సామాజిక మరియు ప్రస్తుత పరిస్థితుల గురించి తెలుసుకోవచ్చు అని రైతులకు వివరించారు.కార్యక్రమంలో విద్యార్థులు వివిధ విస్తరణ అంశాలు అనగా ట్రాన్సెక్ట్ వాక్ చపాతీ పటం సామాజిక పటం వెన్ దయాగ్రం సమస్య చెట్టు మొదలైన వాటిని విద్యార్థులు సరళంగా వివరించారు. కార్యక్రమంలో గ్రామ రైతులు చెన్న రెడ్డి.మధుకర్ రెడ్డి. వంశిధర్. వ్యవసాయ విద్యార్థులు వంశీ. భారత్. నరేందర్. వేణు గోపాల్. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఫ్లై చికెన్ ప్రారంభం ఆహార ప్రియుల మనస్సు దోచిన ఫ్రైడ్ చికెన్

- ప్రపంచ వ్యాప్తంగా ఈ బ్రాండ్ ఎంతో ప్రసిద్ధి



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):

ఆహార ప్రియులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న నిరీక్షణకు తెరపడింది. ప్రపంచ ప్రసిద్ధి చెందిన 'ఫ్లై చికెన్'గచ్చిబౌలిలోని రాజీవ్ గాంధీ నగర్‌లో ప్రారంభమైంది.ఈ సందర్భంగా ఫ్లై చికెన్ ఇండియా సీఈఓ కుల్‌ప్రీత్ సాహ్ని (ఆసియా టాప్ 50 బార్స్‌లో గుర్తింపు పొందిన హూట్స్, హవుసా, గ్రేటర్ దాన్ జిన్, పర్ప్ వైన్ అండ్ కాఫీ బార్ వంటి ప్రసిద్ధ బ్రాండ్ల వెనుక ఉన్న విజనరీ) మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఫ్రైడ్ చికెన్ ప్రియుల మన్ననలు పొందిన ఈ బ్రాండ్ నగరానికి విచ్చేసిందన్నారు. కుర్రకారు హృదయాలు గెలుచుకున్న ఈ బ్రాండ్ తన ప్రత్యేకమైన క్రిస్పీ చికెన్, అంతర్జాతీయ స్థాయి మెను ద్వారా నగరంలో ఫ్రైడ్ చికెన్ అనుభవాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లనుందని చెప్పారు.ఈ ఫ్లై చికెన్ స్కాండినేవియాలో ప్రారంభమైందన్నారు. నాణ్యత, అత్యుత్తమ రుచి, క్రంచీ టెక్చర్ తో ప్రపంచవ్యాప్తంగా ఆహార ప్రియులను ఆకర్షించిందన్నారు.తాజా, ప్రీమియం పదార్థాలతో తయారు చేసిన ఈ వంటకాలు ప్రతి బైట్‌లోనూ అత్యద్భుత రుచిని ఇస్తాయన్నారు. ఓపెనింగ్ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు, గిఫ్ట్‌లు, సర్ప్రైజ్ ట్రీట్స్ కలవన్నారు. ఇద్దరికి యావరేజ్ గా రూ.500 (జీఎస్టీ) మినహా అవుతుందన్నారు.ఈ ఫ్లై చికెన్‌ను నగరానికి తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఫ్రైడ్ చికెన్‌ను కేవలం భోజనంలా కాకుండా ఒక ప్రత్యేక అనుభవంగా మార్చడంపై దృష్టి పెడుతున్నామన్నారు.నగర ప్రజలు ఫ్లై చికెన్ ప్రత్యేకతను ఆస్వాదించడానికి ఎదురు చూస్తున్నారనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ఫ్లై చికెన్ ప్రత్యేక వంటకాల్లో క్రిస్పీ ఫ్రైడ్ చికెన్ వీల్స్, జూసీ టెండర్స్, ఇండల్జెంట్ సూపర్ ఫ్లై శాండ్విచ్, హాట్ చికెన్ లోడెడ్ ఫ్రైస్ ఉన్నాయన్నారు. ఇవన్నీ మిర్చి, క్రంచ్, అసలైన రుచుల సమతుల్యతను అందించేందుకు ప్రత్యేకంగా తయారు చేసినవన్నారు. ఈ అవుట్‌లెట్ 3,388 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉందన్నారు. ఇది మొత్తం 103 సీటింగ్ కెపాసిటీ కలిగి ఉందని చెప్పారు. ఇందులో గ్రౌండ్ ఫ్లోర్‌లో 30 సీట్లు, ఫస్ట్ ఫ్లోర్‌లో 73 సీట్లు కలవన్నారు. ఫ్లై చికెన్ ప్రత్యేకమైన ఇన్‌స్టాగ్రామ్-వర్తి హై-ఎనర్జీ డిజైన్ను ప్రతిబింబించేలా ఈ అవుట్‌లెట్ రూపొందించామని తెలిపారు. ఇది క్యాజువల్ హ్యాంగౌట్స్, లేట్-నైట్ క్రేవింగ్స్, వీకెండ్ ఎంజాయ్‌మెంట్స్‌కి అద్భుతమైన స్థలం కానుందన్నారు.

## తెల్ల హరికృష్ణ సదాలక్ష్మీల 22వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా విద్యార్థి విద్యార్థులకు ఎగ్జామినేషన్ కిట్టును అందించడం జరిగింది




**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి )**

కూకట్ పల్లి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ సదాలక్ష్మీల 22వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా కూకట్ పల్లి ఎల్లమ్మ బండ లోని జిల్లా పరిషత్ ఉన్నతం పాఠశాల, ప్రాథమిక పాఠశాల లో పదవ తరగతి చదువుకుంటున్న విద్యార్థి, విద్యార్థులకు ప్యాడ్, పోచ్, పెన్, పెన్సిల్, స్కేల్, ఎరేజర్ గల ఎగ్జామినేషన్ కిట్టును అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వారితోపాటు మణికంఠ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూకట్ పల్లి ఆంధ్రప్రభ దినపత్రిక విలేకరి దాసరి రాహుల్ ప్రదీప్, బుల్లెట్ రవి, రవీందర్, అర్జున్, శ్రీనివాస్ తదితరులు వారితో పాటు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధా పద్మజ, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు, లక్ష్మప్ప, విట్టల్ గౌడ్, సిద్దయ్య, గోవిందు, సుధారాణి, విజయలక్ష్మి, కిరణ్మయి, స్లివారెడ్డి, అర్చన, మౌనిక, సరోజ, రజిత తదితరు తెల్ల హరికృష్ణ మరియు వారి బృందానికి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి అందజేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజక వర్గం వివేక్ నగర్ లో నివాసం ఉంటున్న వనరస యాదగిరి తండ్రి వి.సీతారాములు (50) గత కొంత కాలంగా మొకాళ్ళ నొప్పితో బాధపడుతున్నారు. పంజాగుట్ట లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం వైద్యులు మోకాలికి బైపాస్ సర్జరీ చేయవలసిందిగా సూచించారు. ఈ మేరకు వారి మనవరాలు కూకట్ పల్లి లోని గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయంలో సంప్రదించగా కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిదికి దరఖాస్తు చేయించగా వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 1,50000 (లక్ష యాభై వేల రూపాయలు) మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా శుక్రవారం ఎల్ఓసి పత్రాలను కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వేంకటేశ్వర రావుల చేతుల మీదగా యాదగిరి మనవరాలు రీతుకు అందచేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులైన రీతు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కలెక్టరేట్ వద్ద జర్నలిస్టుల ధర్నాను జయప్రదం చేయాలి

**- టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్**

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి )**



జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 24న జరగనున్న కలెక్టరేట్ వద్ద ధర్నానుజర్నలిస్టులు జయప్రదం చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇండ్ల స్థలాలు. అక్రిడిటేషన్ కార్డులు. హెల్త్ కార్డులు. పెన్షన్ స్కీమ్. చిన్న. మధ్యతరగ పత్రికలకు గుర్తింపు. జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తదితర డిమాండ్లను గత దశాబ్ద కాలంగా జర్నలిస్టులు రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తులు పెడుతున్న పాలకులు పెడచెవిన బెడుతూ జర్నలిస్టుల సమస్య లను పరిష్కరించకుండా కాలం గడుపుతున్నారని విమర్శించారు. 2014 సంవత్సరం నుండి తెలంగాణ రాష్ట్రంలో అధికారం చలాయించిన బీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రయత్నించకుండా దాటవేస్తూ వచ్చిందని తప్పుపట్టారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి. అప్పటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను గుర్తుంచుకొని వాటిని పరిష్కరించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అధికార ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఒకలా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. ఈనెల 24న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద జరిగే నిరసన కార్యక్రమాల్లో భాగంగా మేడ్చల్ కలెక్టరేట్ కార్యాలయం వద్ద చేపట్టనున్న భారీ ధర్నాలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని జర్నలిస్టుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కి విజ్ఞాపన పత్రం అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకుగాను మేడ్చల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి పెద్ద సంఖ్యలో కలెక్టర్ కార్యాలయం వద్ద జరగనున్న ధర్నాను విజయవంతం చేయడానికి కృషి చేయాలని ఆయన కోరారు.

# నేరాలను నియంత్రించాలంటే సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయి

**- ప్రతి కాలనీలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి**

**- 32 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి, ఐపీస్**

**బాలానగర్, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) :**



ప్రతి ఒక్క కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాలను నియంత్రించేందుకు సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి ఐపీఎస్ అన్నారు. బాలానగర్ సీఐ నర్సింహా రాజు నేత్రుత్వంలో ఇటీవల నిర్వహించిన సీసీటీవీల ప్రాముఖ్యత అవగాహనా కార్యక్రమంలో భాగంగా బాలానగర్ డివిజన్ పరధిలోని ఆదర్శ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఏర్పాటు చేసిన 32 సీసీకెమెరాలను శుక్రవారం సైబరాబాద్ పోలీస్‌కమిషనర్ అవినాష్ మొహంతి, ఐపీస్, బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, ఐపీస్, బాలానగర్ ఏసీపీ హనుమంత రావు తోకలసి శుక్రవారం వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ మొహంతి మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత కోసం పోలీసుశాఖ తీసుకుంటున్న వివిధ రకాల చర్యలపై బాలానగర్ పోలీసులు అవగాహన కల్పిస్తుండటం వల్లనే అన్నివర్గాల ప్రజలు ముందుకువచ్చి స్వచ్ఛందంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటున్నారని అన్నారు. సీసీకెమెరాల ఏర్పాటుకు సహకరించిన ఆదర్శ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను, ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేసి అవగాహనా కల్పిస్తున్న బాలానగర్ సిఐ నర్సింహా రాజును సీపీ అభినందించారు. అంతేకాక సమాజ భద్రతలో భాగంగా ప్రతి కాలనిలో సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇందుకొరకు కావలసిని సాంకేతిక సహకారం అందిస్తామన్నారు. నేర నియంత్రణలో సీసీటీవీలు కీలక పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ సిఐ నర్సింహా రాజు, డిఐ నాగిరెడ్డి, ఎస్ఐలు రాంనారాయణ్, సరళ, హాజీ మియా, ఆదర్శ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శంకరయ్య, దుర్గ, ఆంజనేయులు, రవికుమార్, నాగభూషణం, నాంచారమ్మ, చంద్రశేఖర్ ఇతరులు పాల్గొన్నారు.

# ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి

**- అధికారులను ఆదేశించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) :**



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ లో రూ. 2 కోట్ల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను, రూ.1 కోటి రూపాయల అంచనావ్యయం తో చేపట్టబోయే చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచ్ఎంసి ఈఈ గోవర్ధన్ గౌడ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీలో జరుగుతున్న చిల్డ్రన్ పార్క్, మల్టి పర్పస్ ఫంక్షన్ హల్ నిర్మాణ పనులలో భాగంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. పీజేఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుంది అని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్ ను అన్ని హంగుల తో సకల సౌకర్యాల తో నిర్మిస్తామని కార్పొరేటర్ తెలియచేసారు. ఫంక్షన్ హల్ పేద, మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. ఫంక్షన్ హాల్‌లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగ పడుతుంది అని అన్నారు. ఫంక్షన్ హాల్, చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాల తో చేపట్టి ప్రజలకు త్వరలోనే అందుబాటులో కి తీసుకు రావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, అనిల్ రెడ్డి, వెంకట్ నాయక్, పోశెట్టిగౌడ్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డిఈఈ రమేష్, ఏఈ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రికెట్ టోర్నమెంట్

**- పర్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దోళ్ల దయాకర్**

**- 23 న కె.వి.ఆర్ గ్రౌండ్లో పర్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ**






**చేవెళ్ల ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి):** గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పెద్దోళ్ల పర్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నామని పర్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దోళ్ల దయాకర్ అన్నారు. చేవెళ్ల మండలం రామన్నగూడ గ్రామానికి చెందిన పర్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దోళ్ల దయాకర్ తన తండ్రి మాజీ జెడ్పిటిసి కీర్తిశేషులు పెద్దోళ్ల పర్మయ్య జ్ఞాపకార్థం ఫిబ్రవరి 23 న చేవెళ్ల మున్సిపల్ పరిధిలో కెవిఆర్ గ్రౌండ్లో టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. టోర్నమెంట్ ఎంట్రీ ఫీ 2500 చెల్లించాలన్నారు.ఈ టోర్నమెంట్ లో రోజు రెండు మ్యాచ్ లు నిర్వహిస్తామని గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 50 వేలు, రెండవ బహుమతి 25 వేలు నగదు అందజేస్తామన్నారు. ఈ టోర్నమెంట్లో చేవెళ్ల మండల పరిధిలోని గ్రామాల టీమ్ లకు మాత్రమే అవకాశం ఉందని అన్నారు. మ్యాచ్లో అంపైర్ నిర్ణయం తుది నిర్ణయం అని తెలిపారు. ఆసక్తి గలవారు సురేందర్ రెడ్డి 9573325933, మహేందర్ 9666017852, శ్రీధర్ 8247755361 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రికెట్ క్రీడాకారులుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# టీసీసీ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం




**ముషీరాబాద్, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి) :** మాతృభాష వల్ల విజ్ఞానం వస్తుందని తెలంగాణ హైయర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం అన్నారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మెథడిస్ట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ సెమినార్ హాల్లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. జాతీయ పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి సలహాదారులు, ప్రముఖ విద్యావేత్త డా.కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఒక జాతి సాంస్కృతికంగా పురోగతి సాధించాలంటే ప్రథమ భాషే కీలక పాత్ర అని అన్నారు. టీసీసీ రాష్ట్ర అధ్యక్షులు డా.రాజనారాయన్ ముదిరాజ్ మాట్లాడుతూ గత 40 సం.లుగా ప్రజా సంక్షేమ అభివృద్ధి కొరకు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఓయూ తెలుగు శాఖ అధిపతి ప్రొఫెసర్ సాగి కమలాకర శర్మ, హైదరాబాద్ యూనివర్సిటీ సంస్కృత విభాగం అధిపతి ప్రొఫెసర్ అంబ కులకర్ణి, ద ఇంగ్లీష్ అండ్ ఫారెన్ లాంగ్వేజ్ యూనివర్సిటీ హిందీ శాఖ అధిపతి ప్రొ.రేఖారాణి, మౌలానా అబ్దుల్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ ఉర్దూ శాఖ అధిపతి ప్రొఫెసర్ అబ్దుల్ కలాంకు లాంగ్వేజ్ ప్రొఫెషన్ ఎక్సలెన్సీ అవార్డు-25ను ప్రశంసా, పత్రంతో సన్మానించి అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రభు, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పన్ డైరెక్టర్ లైన్ ప్రేమ్చంద్ మునోట్ జైన్, డా.రవితేజ, యాస్మిన్ కౌసర్, బత్తుల హేమంత్, కళాశాల పిఆర్ఓ శ్రీకాంత్, ఎం.లింగమూర్తి, పి.సమృద్ధి, ఆర్ వైష్ణవి, ఏ.సృజన, డిపార్ట్మెంట్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సైన్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# శివ నామస్మరణతో మార్మోగిన నాంచేరి





**- ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ ఆధ్వర్యంలో పడిపూజ**

**చేవెళ్ల ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి):** శివనామ స్మరణతో నాంచేరి గ్రామం మారుమోగింది. చేవెళ్ల మండల పరిధిలోని నాంచేరి గ్రామంలో శుక్రవారం ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటి చైర్మన్ గడ్డ మీది పెంటయ్య గౌడ్ ఆధ్వర్యంలో సురేష్ పంతులు కరములచే శివ స్వాముల మహా పడి పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. గణపతి పూజ, శివలింగానికి రుద్రాభిషేకం, సహస్ర నామావాళి, శివస్తోత్రం, శివర్చాన, పుష్పాభిషేకం, హారతి, భజన కార్యక్రమాలు నిర్వహించారు.12 మెట్లపై పూలు, పండ్లు కర్పూరంతో అలంకరించి పడిని కాల్చి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు భార్య పాల్గొని అభిషేకాలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... శివనామస్మరణం చేస్తే సకల పాపాలు తొలగి పోతాయని, మానవాళికి శివుని ఆజ్ఞా తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతిరోజు శివుని స్మరించుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రామమంతా శివనామస్మరణతో మర్మోగింది. అనంతరం శివ స్వాములకు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు అత్తెలి అనంత్ రెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ డైరెక్టర్ ఎర్ర మల్లేష్, మాజీ సర్పంచులు రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, సర్వేయర్ శంకర్, చేగురి ప్రవీణ్ రెడ్డి, జయసింహారెడ్డి, గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు,శివ భక్తులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుల గణన సర్వే ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు పెంచాలి

**- మాల మహానాడు మండల అధ్యక్షులు మండలి గోపాల్**

**- ఎస్సీ రిజర్వేషన్లు 18 శాతానికి పెంచాలి**



**యాచారం, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):** ఎస్సీ రిజర్వేషన్లు 18 శాతం కేటాయించాలని మాల మహానాడు మండల అధ్యక్షులు మండలి గోపాల్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన యాచారంలో మాట్లాడారు. రాష్ట్రంలో ఎస్సీల జనాభా 18 శాతం పెరిగిందని ఇటీవల నిర్వహించిన కులగణన సర్వేలో తేలిందన్నారు.రాష్ట్రంలో ఎస్సీల జనాభా 18 శాతానికి పెరిగిందని ఇందుకు అనుగుణంగా వచ్చే బడ్జెట్లో 18 శాతం బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. జనాభా దామాషా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీలకు 18 శాతం రిజర్వేషన్లు పెంచుతామని అధికారంలోకి రాకముందుకు చేవెళ్లలో గతంలో నిర్వహించిన ప్రజాగర్జన సభ వేదికగా కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ ప్రకటించిందని గుర్తు చేస్తూనే డిక్లరేషన్ లోని హామీలన్నీ అమలు చేయాలన్నారు. 2013లో ఎస్సీలకు 15 శాతం బడ్జెట్ పెంచాలని గత ప్రభుత్వం చట్టం చేసిందని ఆ నిధులను తప్పనిసరిగా ఖర్చు చేయాలని అందులో పేర్కొందన్నారు. చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం మాల కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలన్నారు. రాష్ట్రంలోనే ఎస్సిల్లోని మెజార్టీ ప్రజలకు భూమి లేదని అరకొరగా భూములున్న నిరుపేద రైతులకు రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా పథకాలు అందడం లేదని వాటన్నిటిని వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు

**- ట్రాఫిక్ ఏసిపి బాలాజీ**

**- డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ సిఐ వెంకటేశం**



**చేవెళ్ల ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి):** మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఏసిపి బాలాజీ అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ ట్రాఫిక్ డివిజన్ ఏసిపి బాలాజీ చేవెళ్ల మండల ట్రాఫిక్ సిఐ వెంకటేశం ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ ను చేవెళ్ల మండల పరిధిలోని పామెన గ్రామ గేటు వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి బాలాజీ మాట్లాడుతూ... వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడపకూడదని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడితే జైలు శిక్ష జరిమానా విధిస్తామని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. కావున వాహన దారులు మద్యం సేవించి వాహనాలు నడపొద్దని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న సంఘటనల దృశ్య ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ ను నిర్వహిస్తున్నామన్నారు. మద్యం తాగి వాహనం నడిపి రోడ్డు ప్రమాదాల గురైతే కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ లో మొత్తం 24 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశామని అందులో 12 ద్విచక్ర వాహనాలు, 12 ఫోర్ వీలర్ వాహనాలను సీజ్ చేశామన్నారు. వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షితమైన ప్రయాణం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మెరుగైన సౌకర్యాలు, నాణ్యమైన భోజనం అందివ్వాలి

**– ఎంపీడీఓ నరేందర్ రెడ్డి**

**– గురుకుల పాఠశాలలో ఆకస్మిక సందర్శన తనిఖీ**



**యాచారం, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**

వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో నరేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని (శంషాబాద్) గురుకుల పాఠశాల వసతి గృహాన్ని ఎంపీడీవో నరేందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందజేసే భోజనాన్ని పరిశీలించడంతోపాటు మెనూ చార్టు, బియ్యం, పప్పులు, కూరగాయలు, నూనెలు ఇతర అన్నిటినీ పరిశీలించారు. ఆహార పదార్థాలు అన్నిటిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని నిర్వాహకులకు సూచించారు. రోజువారిగా కేటాయించిన మెనూ ప్రకారం పరిమాణం మేరకు పోషకాలతో కూడిన ఆహార పదార్థాలు అందించాలన్నారు. ప్రతిరోజు నాసిరకం కూరగాయలు వాడొద్దని తాజా కూరగాయలే వాడాలన్నారు. వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రధానంగా వేసవిలో నీటి కొరత లేకుండా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. జీవితంలో ఉన్నతంగా ఎదగాలంటే ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరుచుకోవాలని తద్వారా ఎంచుకున్న లక్ష్యాలను సాధించేందుకు ప్రణాళికబద్ధంగా చదవాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కు భూమి పూజ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి21:**

నారాయణ పేట జిల్లా అప్పక్ పేటలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు.బి. దేవమ్మ ,భర్త నర్సింగ్ కు చెందిన స్థలం లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కు భూమి పూజ చేశారు.ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు,రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క,రాష్ట్ర గృహ నిర్మాణ స్పెషల్ సెక్రటరీ వి.పి.గౌతం,జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మహబూబ్‌నగర్ ఎం.పి.డి.కె.అరుణ, నారాయణ పేట శాసన సభ్యురాలు పర్ణికా రెడ్డి, మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీ హరి, షాద్ నగర్ శాసన సభ్యులు వీర్ల పల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు

# నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయి ప్రాజెక్ట్ ఎక్స్పో

**ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**

స్థానిక గుండ్లపోచంపల్లి పరిధిలోని నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో “ఇగ్నైట్ 2025” పేరిట జాతీయ స్థాయి ప్రాజెక్ట్ ఎక్స్పో ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెఎన్టియుహెచ్ ఐ.టి విభాగాధిపతి శ్రీ డా. వనమాల ఉమారాణి గారు మరియు గౌరవ అతిథిగా సిబిఐటి ప్రిన్సిపాల్ శ్రీ డా. సి వి నర్సింహులు గారు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా జంట్రీ లాబ్స్ డైరెక్టర్, శ్రీ పి నరేంద్ర వర్మగారు, సిబిఐటి ఏఐ మరియు డిఎస్ ప్రొఫెసర్ డా. ఆర్ మదన మోహన్, ఐఏఆర్ఈ కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ డా. పి. గోవర్ధన్ గారు, ఎన్రిచ్ హెచ్సిఎం సొల్యూషన్స్ హెచ్ ఆర్ కన్సల్టెంట్ శ్రీ విభ కళ్యాణి గారు, గోకరాజు రంగరాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రొఫెసర్ పి గోపాల్ కృష్ణ గారు, పేటెంట్ ఐపిఆర్ సొల్యూషన్స్ డైరెక్టర్ మరియు శాస్త్రవేత్త డా. ఎం శంకర్ రావు గారు, ఎంఎల్ఆర్ఐటి ప్రొఫెసర్ డా. వి త్రిమూర్తులు గారు హాజరయ్యారు. ఇందులో భాగంగా ముఖ్య అతిథి డా. ఉమ రాణి గారు మాట్లాడుతూ, నేటి సమాజంలో ఎదురయ్యే సమస్యలను సమర్థవంతంగా ఎదురుకోగల సత్తా నేటి యువత కు ఉండాలని అందుకు తగ్గ ఆవిష్కరణలు ఎప్పటికప్పుడు జరగాలని తెలిపారు. అందుకు ఇలాంటి విజ్ఞాన ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. గౌరవ అతిథిగా విచ్చేసిన సిబిఐటి ప్రిన్సిపాల్ శ్రీ డా. సి వి నర్సింహులు గారు మాట్లాడుతూ నేటి సమాజం ఎదురుకుంటున్న నిజ జీవిత సమస్యలను గుర్తించి వాటికి అనుగుణంగా సృజనాత్మక పరిష్కారాలు ఉండాలని అందుకు తగ్గ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, ఇటువంటి ప్రాజెక్ట్ ఎక్స్పోల వల్ల జ్ఞాన సముపార్జనే కాకుండా, నాయకత్వ లక్షణాలు కూడా మెరుగుపర్చుకోవడానికి ఇదొక సదవకాశం అని తెలిపారు. తదనంతరం కళాశాల కార్యదర్శి శ్రీ జె త్రిశూల్ రెడ్డిగారు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని తద్వారా నూతన ఆవిష్కరణలు జరుగుతాయని తెలిపారు. అనంతరం కళాశాల డైరెక్టర్ శ్రీ డా. ఏ మోహన్ గారు మాట్లాడుతూ, నేడు జరిగిన ప్రాజెక్ట్ ఎక్స్పో వల్ల విజ్ఞార్జన జరుగుతుందని, అందువల్ల పరిశ్రమలు మరియు విద్యాసంస్థల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గిస్తుందని అందుకు తమ కళాశాలలో ఉన్న కేంద్ర గ్రంథాలయం కూడా ఎంతో సహకరించగలదని తెలిపారు. తదుపరి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డా. ఆర్ లోకనాథంగారు మాట్లాడుతూ, ఈ



సదవకాశాన్ని అందరు ఉపయోగించావుకోవాలని, విద్యార్థుల ప్రతిభ వెలికితీసేందుకు, వర్ధమాన ఇంజనీర్లకు వారి సృజనాత్మకత మరియు సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఈ కార్యక్రమం ఒక వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి నాలుగు రాష్ట్రాల 25 కళాశాలల నుండి 450 బృందాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. ఈ ప్రాజెక్ట్ ఎక్సపోలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విద్యార్థుల కు ప్రథమ బహుమతిగా పదివేల రూపాయల నగదు, ద్వితీయ స్థానం లో నిలిచిన నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు ఏడు వేల రూపాయల నగదు, తృతీయ స్థానం లో నిలిచిన గోకరాజు రంగరాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థులకు ఐదు వేల రూపాయల నగదు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమ సమన్వయకర్తలు డీన్ సీఎస్ఈ డా. డి మురళి గారు,సీఎస్ఈ విభాగాధిపతి డా. జి రాము గారు ఎఫ్ఎంఈ విభాగాధిపతి కిరణ్మయి గారు , ప్రొ. డా. డి వెంకట్రావు గారు, ఈఈఈ విభాగాధిపతి డా. శశికళ గారు , ప్రో. డా. దిలీప్ రెడ్డి గారు, ప్రొ. శ్రీ లక్ష్మి గారు, మెకానికల్ విభాగాధిపతి అశోక్ కుమార్ గారు, ఎంబీఏ విభాగాధిపతి నాగరాజు గారు,సివిల్ విభాగాధిపతి వెంకటేశ్ గారు, డీన్ ఐసిటి శ్రీనివాస్ గారు, ప్రొ. సౌమ్య గారు, ప్రొ. వరప్రసాద్ గారు, జనరల్ మనగెర్ గోపాల్ రెడ్డి గారు, ప్రొ. దినకరన్ గారు, రాజేష్ వివిధ విభాగపు అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా,సజావుగా జరిపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు ఆదేశించారు.శుక్రవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ నందు ఇంటర్ విద్య, పాఠశాల విద్య,రెవెన్యూ, పోలీసు, రవాణా,వైద్య ఆరోగ్యం,విద్యుత్,పోస్టల్ తదితర శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,మార్చి 5 నుండి ప్రారంభమయ్యే ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో14పరీక్షా కేంద్రాల్లో 8,341మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు.వీరిలో ఫస్ట్ ఇయర్ స్టూడెంట్లు 4,057,సెకండ్ ఇయర్ 4,284 మంది ఉన్నారన్నారు.పరీక్షలను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు చీఫ్ సూపరిడెంట్స్,ఫ్లయింగ్ స్క్వాడ్లు,సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి కఠినమైన నిఘా పెట్టాలని తెలిపారు.స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసి,ఇందుకోసం కస్టోడియన్ మరియు డిపార్ట్మెంటల్ అధికారులను నియమించాలని ఆదేశించారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో ముందుగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశిస్తూ,పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ఉన్నందున జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లోకి ఎవరు సెల్‌ఫోన్ తీసుకురావడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు.విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్సు సర్వీసులు నడిపేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల



వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు,తగిన మందులతో మెడికల్ ఆఫీసర్, ఆశాలను అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను సూచించారు.పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.తాగునీరు,మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఆర్డీఓ శ్రీనివాస రావు,డిఎస్పీ మొగలయ్య,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిద్దప్ప,విద్యుత్ శాఖ అధికారి రమేష్ బాబు,ఆర్టీసీ అధికారి శ్రీనివాస రెడ్డి,విద్యా శాఖ శ్రీనివాస,పోస్టల్ అధికారి అయూబ్ ఖతీబ్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయిలకు అవకాశాలు కల్పిస్తే శక్తివంతమైన వృక్షాలుగా ఎదుగుతారు

**- ఇన్చార్జి సిడిపిఓ బాలేశ్వరి**

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):**



అమ్మాయిలు విత్తనాలవంటి వారనీ ప్రేమతో, అవకాశాలతో పెంచితే అందరికీ నీడను అందించే శక్తివంతమైన వృక్షాలుగా పెరుగుతారనీ వారి ఎదుగుదలను ప్రోత్సహిద్దామని ఇన్చార్జి సిడిపిఓ బాలేశ్వరి పిలుపు నిచ్చారు. వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలో శుక్రవారం మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారు బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కస్తూరిబా గాంధీ పాఠశాల, బునియాదిపూర్ మండల పరిషత్ పాఠశాల,వెలుగొండ మండల పరిషత్ పాఠశాలలో చెట్లు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్య క్రమంలో అమ్మాయిలు విత్తనాలు వంటివారనీ ప్రేమతో, అవకాశాలతో పెంచితే అందరికీ నీడను అందించే శక్తి వంతమైన వృక్షాలుగా పెరుగుతారనీ వారిఎదుగుదలను ప్రోత్సహి ద్దామని ఇన్చార్జి సిడిపిఓ బాలేశ్వరి పిలుపునిచ్చారు. పెబ్బేరు ఎస్సై మాట్లాడుతూ ఆడపిల్లలు మన కుటుంబానికి, సమాజానికి గుండె చప్పుడు అని వారి అభివృద్ధి చెందడానికి అవసరమైన అవకాశాలు మద్దతును ఇవ్వాలని అన్నారు. జిల్లా మహిళా సాధికారిక కేంద్రం నుండి డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఆడపిల్ల కళ్ళలోనూ ప్రకాశమంత మైన రేపటి ఆశ ఉంటుందన్నారు. భవిష్యత్తును మార్చే వారిగా, నాయకు రాలిగా ఉండేలా వారిని శక్తివంతం చేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వినోద, డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్, అటవీ సెక్షన్ ఆఫీసర్ రాణి, ఎస్ ఓ పద్మ, జెండర్ స్పెషలిస్టులు శ్రీవాణి, సలోమి విద్యార్థులు పాల్గొన్నారు.

# రానున్న వేసవిలో నిరంతర,నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలి: జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**



ప్రస్తుత రబీ సీజన్,రానున్న వేసవిలో జిల్లాలో నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జూరాల జనరేషన్ ప్లాంట్,220/132 కేవీ జూరాల సబ్ స్టేషన్, 132/33 కేవీ ,33/11 కేవీ గద్వాల్ సబ్ స్టేషన్, మానిటరింగ్ సెల్ లను ఆకస్మికంగా తనిఖీ చేసి,అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యుత్ సరఫరా ఎక్కడి నుండి వస్తుంది, ఎంత మేరకు సరఫరా అవుతోంది, సరఫరాలో అంతరాయం ఏర్పడితే ఏ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటారు, ఎంత మంది సిబ్బంది విధుల్లో ఉంటారు అనే అంశాలను విద్యుత్ శాఖ ఇంజినీర్ ను అడిగి తెలుసుకున్నారు.తదనంతరం విద్యుత్ సరఫరా, నిర్వహణ, డిమాండ్-సరఫరా అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి, ప్రస్తుత రబీ సీజన్,రానున్న వేసవిలో వ్యవసాయం, గృహాలు, ఆసుపత్రులు, పరిశ్రమలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని, డిమాండ్కు అనుగుణంగా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ప్రజలకు నిరంతర విద్యుత్ అందించడంలో ఏమైనా సమస్యలు ఎదురైతే, సంబంధిత అధికారులు తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ తిరుపతి రావు, అసిస్టెంట్ డివిజన్ ఇంజినీర్లు రమేష్ బాబు, గోవిందు, నవీన్ బాబు, ట్రాన్స్ కో జెన్కో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 31వరకు లక్ష్యాన్ని పూర్తి చేయాలి

**-మంజూరు చేసిన పనులను 100% పూర్తి చేయాలి**

**-గుర్తించిన పనుల వివరాలను అంతర్జాలంలో నమోదు చేయాలి**

**-అధికారుల సమీక్షలో అదనపు డిఆర్డిఓ రాజేశ్వరి**

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి**



లేబర్ బడ్జెట్ ఎస్ బి ఎం,మెటీరియల్ వర్క్స్ పేమెంట్ ఆర్ లేబర్ పేమెంట్ వర్క్స్ మరియు కంప్లిషన్, నర్సరీ ల నిర్వహణ మార్చి 31 వరకు పూర్తి చేయాలని అదనపు డిఆర్డిఓ రాజేశ్వరి అన్నారు.శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ భవనంలో అన్ని మండలాల ఎంపీడీవోలు, ఏపీవోలు, ఈసీలతో జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లేబర్ బడ్జెట్, ఎస్ బి ఎం, మెటీరియల్ వర్క్స్, కంప్లేషన్, నర్సరీల నిర్వహణ మార్చి 31 వరకు పూర్తి చేయాలని, ఉపాధి కూలీలకు కల్పించవలసిన పని దినాలపై, కూలీలకు పని దగ్గర కల్పించాల్సిన వసతులు, త్రాగునీరు,మెడికల్ కిట్, టెంట్ మొదలైన అంశాలను,2024-25లో గ్రామపంచాయతీలు నిర్దేశించిన టార్గెట్ ప్రకారం మొక్కలు నాటి, పండ్ల తోటల పెంపకం లబ్ధిదారులకు లబ్ధిదారులను గుర్తించాలని, ఈత ప్లాంటేషన్ చేయుటకు స్థలాలు గుర్తించి, నిర్వహణ లక్ష్యాన్ని పూర్తిచేసి, ప్లాంటేషన్ చేసిన మొక్కలను పరిరక్షణకు టాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి మొక్కలను పరిరక్షించేందుకు పంచాయతీ కార్యదర్శులు బాధ్యత తీసుకోవాలని అన్నారు. శనివారం సాయంత్రం మెటీరియల్ పేమెంట్స్ వివరాలు అందించాలని, మంజూరు చేసిన పనులను 100% పూర్తి చేయాలని,స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్ల పనులను గుర్తించిన వారి వివరాలను అంతర్జాలంలో నమోదు చేయాలని, 2025-26 సంవత్సరానికి పండ్ల తోటలు పెంపక లబ్ధిదారులను గుర్తించి ఈత మొక్కల ఫౌండేషన్ స్థలాలను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒలు, ఏపిఓలు, ఈసిలు, కార్యాలయ సిబ్బంది శ్రీను, రాజేష్, క్రాంతి, జీవన్, తాహర్, పవన్లు పాల్గొన్నారు.

## మాతృభాషా దినోత్సవంలో చిన్నారుల ప్రతిభాపాటవాల ప్రదర్శన ప్రాథమిక పాఠశాల ముడుమాల!!



**ప్రజా జ్యోతి ఫిబ్రవరి/ 21 2025**

నేడు కృష్ణ మండలంలోని ప్రాథమిక పాఠశాల ముడుమాల యందు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని తరగతి వారిగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు తెలుగు పాఠ్యపుస్తకాలలోని వర్ణమాల, అమ్మ పాట, తెలుగు సంవత్సరాలు, తెలుగు మాసాలు, ఐలమ్మ కథ, వేములు పూసే వేములు కాసే, చెట్టు కథ, తీయతేనీయ సోన నా తెలంగాణ, ఎరుక చెబుతాం సోది చెబుతాం, తదితర అంశాల పై ప్రదర్శించిన కృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు అమ్మ భాష అయిన తెలుగులో అందరు చక్కగా చదవడం, రాయడం నేర్చుకోవాలని, మంచి దస్తూరి గల వ్రాత నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించనైనది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాధ్యాయులు భారతి, దిందప్ప, జ్యోతి, పద్మావతమ్మ, వాలంటీర్ శ్రావణి, సర్వీస్ పర్సన్స్ సోఫీ తదితరులు పాల్గొన్నారు..

## శివలకు 14 సంవత్సరాల నుండి అన్నదాన కార్యక్రమం చేస్తున్న సత్యనారాయణ శెట్టి



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి21:**

జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం జులకల్ గ్రామ శివారలో గల శివాలయం నందు గత14 సంవత్సరాల నుండి బోయలగూడ గ్రామానికి చెందిన మెతుకు సత్యనారాయణ శెట్టి మెతుకు వరలక్ష్మి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం శివలకు నిర్వహిస్తున్నారు. శ్రీశైలంకు పాదయాత్ర వెళ్లే భక్తులకు శివ స్వాములకు అన్నప్రసాద వితరణతో పాటు ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నారు శివయ్య కరుణాకటాక్షం వీరి కుటుంబం పై ఉండాలని భక్తులు మరియు శివ స్వాములు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ శెట్టి కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు శివ స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రంజాన్ మాసం ఏర్పాట్లను ప్రభుత్వపరంగా చేయాలి

**-ముస్లిం మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి**



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి

ముస్లింల పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రంజాన్ ఏర్పాట్లను ప్రభుత్వ పరంగా చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు హబీబ్-ఉర్-రహమాన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కార్యాలయ అధికారికి వినతి పత్రం అందించారు.నాగర్ కర్నూలు జిల్లాలోని 4 మున్సిపాలిటీలు,20 మండలాలలోని మసీదులు, ఈద్గాల వద్ద పారిశుద్ధ్య పనులతో పాటు నీటి వసతి,విద్యుత్,పెయింటింగ్,ఇతర మరమ్మత్తుల కోసం చర్యలు తీసుకోవాలని,స్మశానాల ల వద్ద పారిశుధ్య పనులతో పాటు పెయింటింగ్ తదితర పనులను చేపట్టాలని, అదేవిధంగా షబేఖధర్ సందర్భంగా ప్రత్యేక కార్య క్రమాలు ఉంటాయని రంజాన్ మాసంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు.ప్రభుత్వం జారీ చేసిన విధంగా నాగర్క ర్నూల్ జిల్లాలో కూడా రాత్రివేళలో హెూటళ్ళు,ఇతర వ్యాపారాలను కొనసాగించే విధంగా అనుమతులు ఇవ్వాలని,ముస్లిం జనాభా ఉన్న వీధులలో పారిశుద్ధ్య,ఇతర ఏర్పాట్లను చేపట్టాలన్నారు, నీటి సరఫరాకు ఇబ్బందులు ఉన్నచోట ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని వినతిపత్రంలో కోరారు.మైనార్టీ ఉపాధ్యక్షుడు ఖలీల్, మైనార్టీ నాయకులు మహమ్మద్ గౌస్, మహమ్మద్ హబీబ్ ఖాన్, మహమ్మద్ నజీర్, మహ్మద్ ఖాదర్,ఇంతియాజ్ మహమ్మద్,జాకీర్, ఖాజా బాబా,కిషోర్ తదితరులు ఉన్నారు.

## శివాసాయి దాబాను ప్రారంభించిన ఎమ్మెల్యే



అడ్డాకుల. ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)

అడ్డాకుల మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై కోటాల వేగనాథ్ కు చెందిన శివ సాయి దాబాను దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇసుక సరఫరా చేయాలి అదనపు కలెక్టర్ కు వినతి

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి




నాగర్ కర్నూల్ నియోజకవర్గం లోని నిరుపేదలు ఇండ్లు కట్టుకోవడానికి ఇసుక లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఇసుక సరఫరా చెయాలనీ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్ డిమాండ్ చేస్తూ శుక్రవారం అదనపు కలెక్టర్ ఏ.అమరేందర్‌కు వినతి పత్రంఇచ్చారు. ప్రభుత్వం ఇసుక సరఫరాను నిలిపివేయడంతో కార్మికులు, పేద ప్రజలు ఇళ్ళు నిర్మించు కోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇసుక సరఫరా సక్రమంగా రాకపోవడంతో ఇండ్లు పిల్లర్స్, బేస్మెంట్లు, సంపు గుంతలు, స్లాబ్, సెంట్రింగ్ దశలో నిలిచిపోయా యని అన్నారు. ఇసుక సరఫరా ఆగిపోవడంతో అడ్డా కూలీలు, ఎలక్ట్రీషన్లు, పెయింటర్లు, మట్టిపని కార్మికులు,తాపీ మేస్త్రిలు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ఇసుక సరఫరా చేయాలని వినతి పత్రంలో కోరారు.

# అమ్మను అమ్మ భాషను ఎప్పటికీ మరువవద్దు

**-జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్**

**-తెలుగు భాష మహెూన్నతమైనది విజయ కుమార్**

**-విద్యార్థులను కవులుగా తీర్చిదిద్దాలి శ్రీనివాస్**



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి

అమ్మను,అమ్మ భాషను ఎప్పటికీ మరువ వద్దని జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని సత్యసాయి సేవా మందిరంలో తెలంగాణ తెలుగు సబ్జెక్టు ఫోరం మరియు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరీక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడు తూ మాతృభాషలో మాట్లాడితే భావ వ్యక్తీకరణ చక్కగా ఉంటుందని, ప్రతి విద్యార్థి తెలుగు రాయడం,చదవడం తప్పనిసరిగా నేర్చు కోవాలని అందుకు తెలుగు ఉపాధ్యాయులు విశేష కృషి చేయాలన్నారు.రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ అధ్యక్షుడు విజయకుమార్ మాట్లాడుతూ తెలుగు భాష మహెూన్నతమైనదని ఎందరో కవులు భాషను సుసంపన్నం చేశారని, వారి పరంపరను కొనసాగించాలన్నారు. పండిత పరిషత్ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు ఉపాధ్యాయులు పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులలో సృజనాత్మక శక్తిని పెంపొందిస్తూ కవులుగా, రచయితలుగా తీర్చిదిద్దుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని ముందు తరాలకు వారికి అందించాలన్నారు. అనంతరం జిల్లా స్థాయిలో నిర్వహించిన పదవ తరగతి ప్రతిభా పరీక్షలో ప్రథమ బహుమతి కే.భారతి (జడ్పిహెచ్ఎస్ సి రసవాడ), ఎం.లావణ్య కేజీబీవీ పదర, ద్వితీయ బహుమతి, జి.మేఘన(కేజీబీవీ బిజినపల్లి), తృతీయ బహుమతి కే.గాయత్రీ(జడ్పిహెచ్ఎస్ శిరిసవాడ)లకు నగదు బహుమతి మెమెంటో ప్రశంసా పత్రాలను అందించారు.అనంతరం జిల్లా RUPP నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిమిస్ యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**-పోలేపల్లి యూనివర్సిటీ ముందు ఎస్ఎఫ్ఐ ఏబీవీపీ విద్యార్థి సంఘాల ఆందోళన**



జడ్చర్ల : ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి)

జడ్చర్ల మండల పరిధిలోని పోలేపల్లి సెజ్ లో ఉన్న నిమిస్ యూనివర్సిటీలో ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థులు అస్వస్థకు గురయ్యారని విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న యూనివర్సిటీ గుర్తింపును రద్దు చేయాలని శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఏబీవీపీ విద్యార్థి సంఘాలు యూనివర్సిటీ ముందు ఆందోళనకు దిగాయి. జడ్చర్ల మండలం పోలేపల్లి నిమిస్ యూనివర్సిటీలో నిన్న కలుషిత ఆహారం తిన్న 80 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. అందులో 27 మందికి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో జిల్లా కేంద్రంలోని ప్రవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. దీంతో యూనివర్సిటీ గుర్తింపును రద్దు చేయాలంటూ శుక్రవారం ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలు యూనివర్సిటీ వద్దకు చేరుకొని యూనివర్సిటీని మూసివేసి ఆందోళనకు దిగారు. యూనివర్సిటీ యాజమాన్యం కుళ్ళిన ఆహారాన్ని విద్యార్థులకు అందించడంతో అస్వస్థతకు గురయ్యారని విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న విద్యాసంస్థ గుర్తింపును రద్దు చేయాలంటూ వారు డిమాండ్ చేశారు. మరోవైపు యూనివర్సిటీ యాజమాన్యం తాము సరైన ఆహారాన్ని విద్యార్థులకు అందజేశామని చెప్పడం గమనార్హం. యూనివర్సిటీలో లక్షల రూపాయలు ఫీజులు తీసుకొని నాణ్యమైన ఆహారం అందించకపోవడంతోనే విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని వెంటనే జిల్లా అధికారులు స్పందించి యూనివర్సిటీ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ యూనియన్ల కమిటీలు రద్దు

**- ఎన్నికల చైర్మన్ విజయ్ కుమార్, వైస్ చైర్మన్ సయ్యద్ షఫీ**



నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 21( ప్రజా జ్యోతి ప్రతినిధి)

రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల కమిటీలను రద్దు చేస్తున్నట్టు, జిల్లా ఎలక్షన్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, వైస్ చైర్మన్ సయ్యద్ షఫీ పేర్కొన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలో మీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సహాయ కార్యదర్శి భీమాచారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్లు మాట్లాడుతూ శుక్రవారం రోజు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఎన్నికల కమిటీ బృందం ఐదు మంది సభ్యులు సమావేశమై నాగర్కర్నూల్ జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ తో పాటు అన్ని కమిటీలను రద్దు చేస్తున్నట్టు వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్లు తాజీ మాజీ అధ్యక్షులు పిఎస్టి కమిటీలు తూచా తప్పకుండా పాటించాలని వారు సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకు ఈ కమిటీ విధి విధానాలు ప్రకటించడం జరుగుతుందని ఈ సందర్భంగా చైర్మన్ విజయ్ కుమార్ వైస్ చైర్మన్ సయ్య షఫీ వివరించారు . ఈ కార్యక్రమంలో కల్వకుర్తి కమిటీ సభ్యులు అనిల్ గౌడ్, నాగర్ కర్నూల్ ఎన్నికల కమిటీ సభ్యుడు పాషా, కొల్లాపూర్ కమిటీ సభ్యుడు ఖాసిం తదితరులు పాల్గొన్నారు

## నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు విద్యుత్ సమస్య పరిష్కరించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 21( ప్రజా జ్యోతి ప్రతినిధి)



నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలంల కేంద్రంలోని బీసీ కాలనీలో కొంతకాలంగా విద్యుత్ సమస్య ఉండడం ద్వారా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడంతో నాగర్ కర్నూల్ శాసనసభ్యులు రాజేష్ రెడ్డి తక్షణమే స్పందించి ట్రాన్స్ఫార్మరం శుక్రవారం ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యేకు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ దానం బాలరాజు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు షేక్ ముబారక్,ఎండి షేరు, సిపిఎం మండల నాయకుడు ఖాజామైనుద్దీన్, ఎలక్ట్రిక్ సిబ్బంది కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు